Reg. No. 767

అభినవసరస్వతి

[మాసపత్రిక]

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తలగు
జనమంచి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపబడుచున్నది.
గుంటూరు.

సంపుటము	1939 సం॥ నవంబరు నెల	సంచిక
31		8

విషయములు.

చందాప్రమాణము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	సామాన్యులకు	రు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janamanchi Pattabhirama Sastry,
author of Nagarakhandam Swarnakaravyavaharam
etc., etc.

రాజపోషకులు.

శ్రీమంతు, రాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహదరుగారు,
గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీశ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకర భారతీస్వాములవారు,
హంపి.

౨ శ్రీశ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యానృసింహాభారతీ
స్వాములవారు, పుష్పగిరి

౩ తంగెడ నరసింహారావుగారు, కరణము, మోర్జంపాడు.

౪ ఆర్. రామారెడ్డిగారు, దైవముదిన్నె.

౫ రాజా సురభి వెంకటరత్నాంబ బహాదరుగారు,
రాణి, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము

౬ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౭ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౮ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

పోషకులు.

౧ బాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు
జమీందారుగారు - దేవిడి

౩ రాయప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసు సర్కిలినస్పెక్టరు,
గూడూరు

౪ కొండ్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బనవాపురము.

౫ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇనుమూరు.

అభినవసరస్వతి

సంపుటము ౩౧ | ప్రమాది నామసంవత్సరము కార్తికమాసము. | సంచిక ౭

కృతివిమర్శము

తులసీరామాయణము.

వేఁగుచుక్కగ్రంథమాలకు 22, 27, 31, 34 పుష్పములుగాఁ బ్రకటింపఁబడిన తులసీరామాయణము నయోధ్యాకాండ ప్రథమద్వితీయభాగములును నరణ్యకాండ కిష్కింధాకాండలును జిరకాలముక్రిందనే మాయభిప్రాయమును గోరి కార్యస్థానమున కనుపఁబడియున్నయవి. ఇతరకార్యవ్యగ్రతచే నింతవఱకుఁ జదువఁదీరక స్వాభిప్రాయ మొసంగమికి గ్రంథకర్త క్షమింప సంప్రార్థ్యమానుఁడు. ఆయన భాగవతుల నృసింహశర్మగారు. ఈగ్రంథము నిర్వచనము. ఏ కరణికపు లెక్కలో గికికొను మాయూరి యొక యాకతాయవాలా ముప్పదియొక్క వత్సరములనుండి గొప్పగొప్ప విద్వత్కవులచేఁ గొనియాడఁబడు మత్పత్రికం దెగడుచు "ఉచితంగా పంపడంవల్ల ఎవరో తెలియనివాండ్లు, ఆగ్రంథచిరునామాలు, గ్రంథకర్తల మరణానంతరము, విడిగా ముద్రింపించుకొని, లాభించవచ్చునని, ఎవరియో ప్రబంధశకలాలు...యివే కదూ తమపత్రిక చాటేది" అని నన్నుఁగూర్చి వ్రాసిన ట్లీగ్రంథకర్తకవనమును గూర్చియు నేతులువ లేమియనుటచేతనో

మ. పలువల్ శుంఠలు దుఃఖభాజనులు దేవానాంప్రియుల్ కొంద ఱ
యళ్యలు దూషించినఁ గోవిదుల్ బళిబళీయంచుం బ్రశంసించినన్
కలతం జెందక గర్వమొందక నిరాఘాటంబుగన్ రాముపై
తలఁపుంబెట్టి సుధాకరండము నయోధ్యాకాండముం బల్కెదన్. ౫

అని యయోధ్యాకాండారంభమం దవ్వారి కంఠోక్తిప్రయోగ మాచరించి యనంతరాత్మీయకార్య మారంభించెను. పర్యవసానమునఁ బరిభూతులే యైనను సురల నసురులుంబోలె నుకవుల శుంఠ లెక్కడను వెక్కిరించుచునే యుందురు. ఈతులసీ రామాయణము హిందీభాషలో నిదివఱ కెవరో వివరించియుండ శ్రీనృసింహశర్మగా రాంధ్రీకరించిరి. కవిత్వము మృదుమధురమై కావలసినన్ని లోకోక్తులతో నేవారికిని నింపుగలిగించుచున్నదనుటకంటె నేతద్గ్రంథప్రాశస్త్యమునుగూర్చి యెక్కువ వ్రాయఁ జాలను. మచ్చునకు మఱికొన్ని పద్యములు ప్రదర్శ్యమానములు.

సీ. అనిశంబు ననుఁ గూర్మి నాదరించిన యత్త
మామలఁ గలనైన మఱవనసుము.
ధర్మధురీణులు తనయులై జన్మించి
రని సంతసించుట యర్హమనుము.

వనవాసమున మేము పరితపించెదమంచు
పరితాపముం బొందవలవదనుము.
లోకైకవీరులు నా కంగరక్షగా
ఉండ సుంతయు హాని యుండదనుము.
పతిని దైవంబుగా నెంచుసతికి నెందు
కష్టమనునది కలనైనఁ గలుగదనుము.
భయము దుఃఖంబు శ్రమము సందియము లేక
సీత లోకైకయశము నార్జించుననుము. అయో-కాం. 613

తే. అనృతము వచించి యన్యుల నటమటించి
ముగ్ధలం గాంచి వలపింప ముచ్చటించి
మెలఁగు పాపాత్ముగతి నాకుఁ గలుగుఁగాక
కపటభావంబు గలిగిన ఖలుఁడ నేని. 913

తే. వైదికపథంబు విడిచిన బ్రాహ్మణువలె
విను మనిర్వాచ్యగతి కేను వెడలువాఁడ
రామునిం ద్రోసిరాజని రాజ్యకాంక్ష
కపటభావంబు గలిగిన ఖలుఁడ నేని. 915

మ. దనుజుల్ కొంద ఱధర్మకర్మపరులై ధాత్రిన్ విజృంభింప యా
తన సైరింపఁగలేక లోక మడలన్ ధర్మావనార్థంబు భూ
జనులం గారణజన్ముఁడై వెలసె సాక్షాద్విష్ణు వీరాముఁడై
మనమా! ధర్మపథంబుఁబట్టి చనుమా. మా రాము సేవింపుమా. 971

ఈమకుటముతో నింక నెన్నో పద్యము లున్నయవి.

తే. శస్త్రధారునితోడ భిషక్కుతోడ
ప్రభువుతో మర్మ మెఱిఁగినవానితోడ
పండితునితోడఁ గవితోడ బలియుతోడ
ధనికుతో మూర్ఖుతో విరోధంబు తగదు. ఆరణ్యకాం. 447

సీ. తన జీవితముదాఁకఁ దల నమ్మికొనినట్టి
దాసుండు సుఖయింపఁదలఁపఁగలఁడె?
అభిమానవశమున నన్యుల నడుగక
వెడలు యాచకుఁడు జీవింపఁగలఁడె?

అనిశంబుభోగదుర్వ్యసనంబులకుఁ జిక్క
ధనికుండు ధనవృద్ధిఁ దనియఁగలఁడె?
అన్యుల కీక తా ననుభవింపకయుండు
పిసినికిఁ గీర్తి లభింపఁగలదె?
చదలు గోవని పాలను బిదుకఁగలమె?
వసుధ వ్యభిచారి సద్గతి వడయఁగలదె?
ఉచిత మెఱుఁగక వగగూరి యోమిటారి!
వెడఁగుచందాన ననుఁగోరి జేలవైతి. ఆరణ్యకాం. 280

ఉ. సుందరకన్యవౌదువు. వసుంధరకెల్ల నపూర్వమైన నీ
చందము నందముం బొగడ శక్యమె? నీసొబ గిట్టిదంచు నె
న్నందరమా లతాంగి! భువి నా తల దన్నిన వన్నెకాండ్ర నీ
వెందఱఁజూచినావొ? విను మేనన నెంతటివాఁడఁ గామినీ! 276

తే. రామచంద్రుండు త్రిభువనప్రభువరుండు.
అతఁడు సర్వస్వతంత్రుఁ డత్యధికబలుఁడు,
నే నతని పాదదాసుండ నీకు నేను
తగుదునే రాజపుత్రి! సౌందర్యవతివి. 278

—♦ ధర్మశాస్త్రముల మార్పు ♦—

(శృంగేరి...స్వాములవారు)

...జను లేయేపదార్థములం దేయేభావన సేయుదురో యావస్తువునం దాభావనకుఁ దగినగుణ ముండవలయునను నిర్బంధ మేమియు లేదుకాని భావనానుగుణముగా ఫలము నొందుదు రనుటలో సందేహ మేమియు లేదు ... రాజకీయ నిబంధనములం గల్పింపఁజాలు సభాసదులు విద్యావంతులుగాను బూర్వాచారవిచారదక్షులుగాను దూరదృష్టిగలవారుగాను నున్నారను విషయంబున నెవ్వరికిని సంశయములేదు. వారు తమ వెనుకటికాలపురీతిని బూర్వచరిత్రములవలనఁ దెలిసికొని పూర్వపురీతులను మార్పఁ దగిన కాలమును గనిపెట్టి వర్తమానకాలమందుఁ జేయఁదగు నిబంధనలు భవిష్యత్కాలమం దెంతవఱకు మార్పులేకయుండఁదగుననుట నూహించి నిబంధనలను గావింతురు. ఇంతకంటె నధికమగు సామర్థ్యము వారి కుండవచ్చునను నంశము నంగీకరించుట కవకాశము లేనందున నట్లు చేయఁబడిన రాజకీయనిబంధనములందుఁ గాలానుగుణముగాను దత్కాలపు జనుల శక్తిననుసరించియు దిద్దుబాటులను జేయుట యుక్తముగానే యున్నది. అయినను హిందూధర్మశాస్త్రములను గల్పించియున్న మహర్షులు సామాన్యులుకారు. వారు యోగశక్తిచేఁ గాలత్రయజ్ఞానులని యెన్నఁబడుచుండిరి. దానిచే భవి

ష్యత్కాలస్వభావమును జనుల శక్తియును నూహచే నెఱుంగవలసిన యావశ్యకము వారి కుండదయ్యె. ఆమహర్షులు ధర్మశాస్త్రములను రచియించినప్పుడే యాయాకాలపు జనుల శక్తికిఁదగినట్లు ధర్మముల నేర్పాటుచేసియున్నారే కాని సర్వకాలములందును నొక్కవిధమగు ధర్మమునే యాచరింపవలయుననియు దానికి భిన్నముగా నాచరించుటచే జనులు దోషు లగుదురనియుఁ జెప్పియుండలేదు. కృషికర్మము బ్రాహ్మణునికిఁ గృతత్రేతాద్వాపరయుగములందు సహజధర్మమని చెప్పలేదు. కలియుగమునందు బ్రాహ్మణునికి స్వయంకృషి చేయుట ధర్మమని చెప్పియున్నారు. ఇతరయుగములలో స్వర్ణస్తేయ సురాపాన బ్రహ్మహత్యాది పాతకములకు మరణాంతప్రాయశ్చిత్త మాచరింపఁ దగుననియు నట్టి మహాపాతకములు కలియుగమం దల్పప్రాయశ్చిత్తాచరణముచే నివారణమగుననియుఁ జెప్పియున్నారు. దీనివలననే యాయాకాలమందలి జనుల శక్తికిఁ దగినటులే మహర్షు లనుగ్రహపూర్వకముగా నిబంధనలను గల్పించియున్నారని స్పష్టమగును. మఱియొకవిద్యమానమును యోజించుటచేతను మహర్షులు భూతభవిష్యత్కాలసంగతుల నెఱింగియుండిరనువిషయము తెలియనగును. భారతాదీతిహాసములను జెప్పియున్న వ్యాసమహర్షులు కృతాదియుగములందుఁ బ్రబంచస్థితి యెట్లుండెననియుఁ గలియుగంబునఁ గొంతకాలము చన్నపిదప నేరీతిగా రావచ్చునను నంశమును సూచించియున్నారు. భారతమునందుఁ జెప్పియున్నరీతిని బ్రకృతము ప్రపంచమున్నరీతిని నొండొంటితో సరిపోల్చి చూడఁగా బహుకాలమునకు ముందుచెప్పియుండు నంశములలోఁ గొన్ని యిప్పుడే యనుభవమునకు వచ్చియున్నవిగాను నింకను బెక్కువిషయములు కొలఁదికాలములోనే యనుభవమునకుఁ రాఁదగినవిగాను నున్నవి. భారతమువ్రాసినవారు వ్యాసులు గారనియు భారత మేకకర్తృకము గాదనియు భిన్నభిన్నకాలములం దనేక గ్రంథకర్తలచే వ్రాయఁబడినదనియుఁ గలియుగమహనీయుల సిద్ధాంతంబని తెలియవచ్చెడు. అది యెట్టులైన నుండుఁగాక. భారత మేకాలంబున నెవరిచే వ్రాయుటకారంభింపఁబడినది? ప్రారంభించినవా రెంతవఱకు వ్రాసియుండిరి? ద్వితీయభారతకర్త యెవరు? వా రెప్పు డారంభించి యెంతవఱకు వ్రాసిరి? ఈప్రకారముగా నెన్నిమాఱు లెందరుజనులచే వ్రాయఁబడినది? అనువిషయ మింకను నీకలియుగమహానుభావులచే నిష్కర్షింపఁబడినట్లు తోఁపదు కావున నట్లు నిష్కర్ష యగునంతవఱకును మన పూర్వులు పారంపర్యముగా మనకిచ్చియున్న తెలివియందే విశ్వాసముంచి భారతము వ్యాసమహర్షులచే రచింపఁబడినదని యొప్పుకొనుటలో నపాయ మేమియుఁ గలుగఁబోదు. పైఁజెప్పినట్లు భారతము పుట్టినకాలమైనను దత్కర్తలైనను నింతవఱకును నిర్ధారింపఁబడియుండనందున నిప్పటివా రూహించునట్లు భారతము పుట్టియుండలేదని ధారాళముగాఁ జెప్పవచ్చును. ఈసందర్భమువలనను మనపూర్వులకు ముందటియంశములను నెఱుంగఁదగు సామర్థ్యముండెనని మన యిప్పటి యనుభవమువలన నొప్పుకొనవలయు. అట్టివారు గొప్పవారనియు జ్ఞానులనియు మన మేలయొప్పుకొనఁగూడదు? ఇందుచేఁ గాలత్రయజ్ఞానులగు మహర్షులచే ముందుగానే కాలమును జనుల స్థితియును నెఱింగి చేయంబడియున్న ధర్మశాస్త్రములందు మార్పులను నల్పజ్ఞులైన మనము గావించుట కవకాశ మెక్కడిది?... మన బుద్ధికౌశలముచేతను నొదవియుండు సందర్భములచేతను బూర్వమహర్షులను వారి జ్ఞానమును సామర్థ్యమును నొప్పుకొనుట కవకా

శము లేదనిన...ఇక్కాలపు స్థితిచే నవివేకజనులకుఁ బరద్రవ్యాపహరణ పరదారాభిమర్శనములందుఁ గోర్కి వొడమ...వారందఱుం జేరి పరద్రవ్యాపహార పరదారాభిమర్శనాదులు దండార్హములు గావని రాజకీయనిబంధనములలో సవరణలు చేసి యీవలయునని ప్రార్థించినచో రాజులు బహుజనుల ప్రార్థనంబని యంగీకరించి యారీతి గాఁ జట్టములను మార్చియిత్తురా? మార్చెనేని యటువంటిరాజు రాష్ట్రము క్షేమముగా నుండునా? ఆరాజువర్తనము న్యాయ్యంబని స్తోత్రార్హంబగునా? దీర్ఘముగా విచారము చేసి గుణదోషముల నెఱింగి యుక్తియుక్తములగు నాలోచనాంశంబుల నిచ్చినచో నావిషయమునందుఁ బ్రవర్తింపవచ్చునే కాని యవిచారమూలములగు నంశంబుల కవకాశ మొసంగి యస్మృయి నడుచుకొను రాజు లోకనింద్యుఁడే యగును. అదియట్లుండనిండు...శాస్త్రమనఁగా నేమి స్వేచ్ఛచే నిరంకుశముగాఁ బ్రవర్తించు మనుష్యుని నంకుశప్రాయమగు నియమముచేఁ బట్టి నిలుపఁదగినది శాస్త్రశబ్దముచేఁ దోఁచెడునర్థము. ఇట్టిశాస్త్ర మిప్డు సిద్ధముగానే యున్నది. కావున...తత్కాలమందు మనకుఁ గష్టమైతోఁచినను బరిణామంబున మహాఫలమునే యీఁదగినవై నందునఁదాత్కాలికవృత్తిని నిరోధించి సాధ్యమైనవఱకు శాస్త్రోక్తధర్మముల నాచరించుటయు నధర్మములను బూర్ణముగా విడుచుచు వచ్చుటయు శ్రేయస్కరము.

—♦ మహాభారతచరిత్ర నిరాకరణావతారిక ♦—

(వైయాకరణకేసరి పుల్య, ఉమామహేశ్వరశాస్త్రిగారు)

... దేశమిప్డు... విబుధశబ్దవాచ్యుల కాలవాలమైనందుల కెంతయుఁ జింతించుచున్నారము...బ్రాహ్మణులై పుట్టిన పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు... కొంత సంస్కృతభాష నేర్చి ... మహాభారతమును విమర్శించుట స్వార్థసాధకము కావున నెంతయు నభినందనీయమే. కాని విమర్శించునపుడు ... విపరీతవాసనల వెదచల్లినట్లు గ్రంథమువలన విశదీకరింపఁబడినది ... వేదములను ... విభజించి యజ్ఞజనతారణమునకై వాని యర్థ...ముపాఖ్యానాదులతో ఛందోబద్ధముగఁ జేసి ధర్మాధర్మస్వరూపమును స్పష్టముగ వెల్లడించిన శ్రీవేదవ్యాసులవారిని నిషాదునిగాను జండాలునిగాను నసత్యపువ్రాఁతలు వ్రాసినవానిఁగాను...పాండవ...ధర్మము లధర్మములుగాను గౌరవుల యధర్మము ధర్మముగాను జగన్నాటకసూత్రధారుఁడైన ... శ్రీకృష్ణుని మాయావియగు వంచకునిగాను మనుష్యమాత్రునిగాను గ్రహించుచు లోకమున వెల్లడించుటయే వీరి విపరీతవాసనకు సాక్ష్యమొసఁగుచున్నది. అన్నివిధముల జాతిమతభ్రష్టత సంభవించుచున్న యీసమయమున సర్వథా హేయము...గు సుబ్రహ్మణ్యశాస్త్రిగారి గ్రంథమందలి విషయములను ఖండించుట ప్రత్యాగ్యమత్యనకును విధియైనను శ్రీ మహాభారతతత్త్వామృతమును లోకమునకు శ్రీకృష్ణభారత గ్రంథరూపమునఁ బంచిపెట్టిన...కవిరాజ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రులవారికే తద్విధి లభించినందుల కెంతయు సంతసించుచుంటిమి. ఈ...గ్రంథము...నఁ బెండ్యాలవారి వ్రాఁతలనార్యములని స్పష్టీకరించి చెప్పుచున్నవి. పాశ్చాత్యవిమర్శనాపద్ధతి ననుసరించి వారు కాలనిర్ణయ

ము చేయుటలోఁ గవిరాజుగారు వ్యక్తీకరించిన విషయము...శాస్త్రసమన్వయపద్ధతిలో ...విద్వద్రంజక మగుచున్నది. రచనావిధానాదికమును విమర్శించుటలో ,... కేవల పాశ్చాత్యపద్ధతిననుసరించుట వారిపాశ్చాత్య రుచిని విశదీకరించుచున్నది. వ్యాసవాల్మీకుల కవితాశైలి ... వారు నిరూపించిన యర్థతత్త్వము విమర్శనీయములా యని నిరూపించుటకుఁగూడ నశక్తులమగు మనము వారు బోధించిన యర్థము లెవ్వియని జిజ్ఞాసువులమై విమర్శించుకొ...నుట ... సంప్రదాయము. కాని యాధునిక... కావ్యముల రీతిని శబ్దార్థసాధుత్వాసాధుత్వవిమర్శనము సర్వజ్ఞులగు ఋషుల గ్రంథముల విషయమై కాదు.

వ్యాకరణముకూడ నిట్టి సాధుత్వాసాధుత్వముల నిరూపించుటలో తెలిపినట్లు "ఛందసి దృష్టానువిధిః, ఛందోవత్ సూత్రాణి భవంతి" అను పరిభాషలచే వ్యక్తీకరించినది. ఇట్టిస్థితిలో రచనావిధానాదికము విమర్శించుటలోఁ బెండ్యాలవారు నవీనసంస్కారణపద్ధతి ననుసరించుట కడుంగడు శోచనీయము. ఈవిషయమే నిరాకర్తలగు కవిరాజుగారు ద్వితీయపరిహారమున బాగుగా నిరూపించిరి. ఇట్లే... శాస్త్రిగారు గాథావిశేషముల విమర్శించుటలోను పాండవపక్షపాతుల విమర్శించుటలోను విరాటాదుల విమర్శించుటలోను జూపిన మేధావిశేషము కేవలము గర్హ్యమై మతాంతరప్రవిష్టుల దురభినివేశ నిందావాక్యములవలె హేయతను వ్యక్తీకరించుచున్నది. లోకమున నెవ్వరు నిట్టి దుర్విమర్శనము లెన్నటికిం జేయకుండునట్లు సర్వవిషయములును బూర్తిగ ఖండించిన కవిరాజుగారి కార్యలోక మంతయుఁ గృతజ్ఞతను వెల్లడించుఁగాక...

మహాభారతచరిత్ర నిరాకరణము

(కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు)

మహాభారతచరిత్రమను పేరితో...పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచింపఁబడి...నది. ఈరచనమువలన గ్రంథకర్త బ్రాహ్మణజాతియందుఁ బుట్టినను హిందూమతమందు...నమ్మకములేని రిఫార్మరని తెలియవచ్చుచున్నది. వీరి పదియవయేట వీరిచే భారతముం జదివించి తండ్రిగారు భారతకథాలోలుంగాఁ జేసిరఁట. లోలము చలనము...కనుక వీరు భారతకథలందుఁ జంచలత్వము కలవారైరని సత్యము ప్రకటింపఁబడినది...తండ్రి నాఁటిన బీజమే...భారతచరిత్ర వ్రాయించినదఁట.. తండ్రిగారే కృష్ణుఁడు రామునివంటి శుద్ధచారిత్రుఁడు కాఁ (డనియుఁ గుం) తీద్రౌపదులే కురువంశనాశకురాం (డ్రనియుఁ జె) ప్పుచుండువారఁట. లోకములోఁ దండ్రిగుణములు కొడుకున కబ్బెననుట సహజమేకదా ! ...ఈ భారతచరిత్రము...వ్రాసి యిందువలననే ... రాజావారి యనుగ్రహము సంపాదించుకొని పిఠాపురముఁ జేరినారఁట... పిమ్మట రెండుకన్నులును బోయినవఁట. చెన్నపురిలో వైద్యము చేయించుకోఁగాఁ జావుదప్పి కన్ను లొట్టవోయెనన్న ట్లొకకన్ను...వచ్చినదఁట. పిదపఁ గృష్ణద్వైపాయనుఁడు శ్రీకృష్ణుఁడు నను భాగములు వ్రాసి మరల రోగగ్రస్తులైరఁట. ఎట్లయినను దమ పట్టుదల మానక గ్రంథము ముగించి...రని వ్రాసిరి ... వీరిగ్రంథములోఁ జాల భాగ మూహాప్రపంచముమీఁదనే నడచినారు. కొన్నిచోట్ల నపార్థములు కల్పించి

నారు. కొన్నిచోట్లఁ బ్రమాదమునకు లోనైనారు...భారత ధర్మములు తగినవి కావనియు జాతిమతాచారములతో నవసరము లేదని యు సర్వము బ్రహ్మమనియు...కృష్ణుఁడు వ్యాసుఁడు పాండవులు ద్రౌపది లోనగువారి...మత మప్రశస్తమనియుఁ జెప్పినారు. వీరిమార్గమున గ్రంథపరిశోధనమునకు దిగినచో నేగ్రంథమైన నిట్లు పనికిరాకుండఁ జేయవచ్చును. రామాయణము గొంచె మంగీకరించి...నారు. వీరివలెఁ బాశ్చాత్యధర్మములం బురస్కరించుకొని విమర్శించినచో దానికి నింకెన్నిదోషములు చెప్పవచ్చును... "భారతః పంచమో వేదః" అనిచెప్పినగ్రంథమే వీరికి సరిపడినదికాదు ... భారతములో వీరి మతమునకు సరిపడినచోటఁ బ్రమాణముగా గ్రహించి సరిపడనిచోటఁ బ్రక్షిప్తమనికాని సౌతిదనికాని గీతిదనికాని తిరస్కరించినారు.

వ్యాసుఁడు కిరాతుఁడని నిందించినారు. కిరాతకృతగ్రంథమం దొకానొకచోనైన గ్రహించి ప్రమాణీకరించుకొనుట వీరి యజ్ఞానమని చెప్పకతప్పదు. ఇందు వీరు సంఘసంస్కారపక్షమునకు ననుకూలముగా ననేకములు తప్పుత్రోవలం ద్రొక్కినారు...గ్రంథేతివృత్త మసత్య(మనియుఁ గ)థానాయకులు నీచులనియు వ్రాసినారు...పనికిమాలినగ్రంథమును వ్రాసి దోషినైతినని వ్యాసుఁడు విచారించెనని యభిప్రాయమును బ్రకటించినారు...వ్యాసుఁడు...

శ్లో. భారతవ్యపదేశేన హ్యామ్నాయార్థః ప్రదర్శితః
దృశ్యతే యత్ర ధర్మాది స్త్రీశూద్రాదిభి రప్యుత
తథాపి చిత శ్చైదైహ్యో హ్యాత్మా చైవాత్మనా విభుః

(వేదతుల్యభారతము వ్రాసితినిగాని నాయాత్మ తరితపించుచున్నది.) అనియాలోచించు సమయమున నారదుఁడు దర్శనమిచ్చి.

శ్లో. కృతవాన్ భారతం యస్త్వం సర్వార్థపరిబృంహితం
జిజ్ఞాసిత మధీతంచ బ్రహ్మ యత్తత్సనాతనం
తథాపి శోచ స్యాత్మాన మకృతార్థఇవ ప్రభో
యథా ధర్మాదయశ్చార్థా మునివర్యానువర్ణితాః
నతథా వాసుదేవస్య మహిమా హ్యనువర్ణితః

భారతమున సర్వధర్మములు విస్తరించి వర్ణించినట్లు వాసుదేవుని వర్ణింపవైతివి కావున వర్ణింపుము, నీమనః క్లేశంబు దీఱునని యానతిచ్చెననియు నయ్యుపదేశంబున వ్యాసుఁడు భాగవతముఁ జేసెననియు నున్నదికాని వీరు వ్రాసినట్లు లేదు. వీరును వీరి తండ్రిగారును వాసుదేవుని...శుద్ధచారిత్రుండుగాఁడని చెప్పినవారు ...వాసుదేవుని విస్తరించి వర్ణింపమి...వ్యాసునకుఁ జింతకలిగినది. ఈచింతాకారణము వీరియు వీరి తండ్రిగారియు నభిప్రాయమున కుపకరిం...పదు. భారతము వ్రాసి వ్యాసుఁడు దోషినైతినని విచారించెనని భారతమునైఁగల యనిష్టతంజేసి ప్రకృతమునకు సరిపడ వ్రాసినారే కాని తద్విచారకారణకార్యములు స్వమతవిధ్వంసము చేయుచున్నవని తెలిసికొనఁ జాలరైరకటా! శిష్యులు రామాయణము నంతయుఁ బారాయణముఁజేయుదురనియు

భారతమంతయుఁ బారాయణముచేయక భగవద్గీతలను మాత్రము ... చేయుచుందురని యునే వ్యాసుని విచారకారణమఁట. రామాయణమునందైనను బ్రాయికముగా సుందరకాండముమాత్రమే పారాయణము చేయుచుందురు. దానంజేసి తక్కినదంతయు వ్యర్థమగునా? ఆకారణమును బురస్కరించుకొని వ్రాసిన భాగవతమునుమాత్రము రామాయణమువలెఁ బారాయణముచేయుదురా ? చేయనప్పుడు నారదోపదేశమును వ్యాసరచనమును వ్యర్థములే కావా? భగవద్గీతలుగాక భారత మంతయుఁ బారాయణము చేయరనుట తెలియకయే. వర్షాదులకై విరాటపర్వము పారాయణముచేయుదురు ... భారతమంతయుం బారాయణముచేయువారు పెక్కురు గలరనియుం జెప్పఁగలము... భారతములోని యొక్కొక్కయక్షరమే రామాయణాదులన్నిటికి సరివచ్చునని చెప్పఁబడియున్నది కావున ... మహామనువులవలె నించుక పఠించినను వేదశాస్త్రపురాణాదులం బఠించిన ఫల మందినవార మగుదుమని యట్లు చేయుచున్నారనియుం దెలివికిం దెచ్చుకొందురుగాక... పాశ్చాత్యదృష్టి పెట్టి చూడక శాస్త్రజ్ఞానదృష్టిం జూచిన సర్వము సంగతమే, యగు...పాండురాజు శతశృంగపర్వతమందు మృతినొందఁగా మాద్రి రాజుతోఁ జితాగ్నియందు మృతినొందెనని యున్నదనియు వారి శరీరములు ఋషులు హస్తినాపురమునకుం దేఁగా నచట దహింపఁబడినట్లున్నదనియు నిది యసందర్భమనియు వీరు పలుకుచున్నారు. ఇది పెద్ద శంకయని పంతులుగారి యభిప్రాయము. శంకయే కాదని పండితుల యభిప్రాయము. శతశృంగమందు మాద్రియుఁ బాండురాజును దహింపఁబడిరి. తరువాత 17 దినములకు వారి దేహములు...హస్తిపురికిఁ దెచ్చినట్లు భారతమున నున్నదియే. ఇట..."దేహయో రస్థీని, అగ్నిహోత్రాదభి స్సంస్కారలంభనార్థం" అని నీలకంఠాచార్యులుగారు వ్యాఖ్యానము చేసియున్నారు...అస్థిసంస్కారమం దిట్లే...శల్యములకు దేహములనియే వాడఁబడుచున్నది. కావున నిది లఘుశంకగాని గురుశంక గాదు. మఱియు నాదిపర్వమునఁ గర్ణుఁడు సద్యోగర్భజనితుఁడుగా వర్ణింపఁబడినాఁడనియు నారణ్యపర్వాంతమునఁ గుంతి 10 మాసములు... మోసి కనినదియని చెప్పినాఁడనియు నన్నయభట్టు రెుఱ్ఱాప్రగడకవులు యథామాతృకముగానే యాంధ్రీకరించినారనియుఁ బరస్పర భేదము వీరు సూచించినారు...ఆదిపర్వమునకు భిన్నముగా నారణ్యపర్వమున ... 10 మాసములు మోసినట్లు సంస్కృతభారతమున... లేదు.

శ్లో. తతో గర్భ స్సమభవ త్పృథాయాః పృథివీపతే
శుక్లే దశోత్తరే పక్షే తారాపతిరివాంబరే
సా బాంధవభయా ద్బాలా గర్భం తం వినిగూహతి.

ఇందు దశోత్తరశబ్దము ప్రమాదమును గలిగించు... నీలకంఠాచార్యులవారు ... దశోత్తరే, "ఏకాదశే శుక్లే పక్షే ప్రతిపది చంద్రఇవ బాల ఉద్భూతః, మాఘశుక్లప్రతిపది కర్ణజన్మేత్యర్థః" అని వ్యాఖ్యానము చేసియున్నారు. దీనింబట్టి ... సూర్యుఁడు మఘశుక్లప్రతిపద్దినంబునఁ గుంతిం గూడెననియు నానాఁడే గర్భమయ్యెననియు నాఁడే కర్ణుఁడు పుట్టెననియు స్పష్టమగుచున్నది... పండితంమన్యులు తమకుఁ దెలియదనుకొనక తమదోషము పరులపైఁ బెట్టఁజూచుదురు. ...

సంగ్రహాధ్యాయపర్వమున విపులముగాఁ జెప్పఁదగినవి సంక్షేపించినాఁడని యాక్షేపణము...సంగ్రహాధ్యాయములో సంగ్రహముగాక విపులత యెట్లుండును ? విపులత్వమున్న నది సంగ్రహాధ్యాయ మెట్లగును ? ఇంతమాత్రమైన విచారించుకోక పోయినందులకు విచారింపనైయున్నది. ద్రోణపర్వములో ఘోరయుద్ధములు జరిగిన వనియు భీష్మపర్వములో వ్యూహములు పన్నుటతో సరిపోయినదనియు భీష్ముఁ డంతగాఁ బోరలే(దనియు న)ట్లు చేతఁగానివాఁడుగనుకనే దుర్యోధనుఁడు "పదేపదే" వానిరక్షణమునకై యుద్బోధించుచు వచ్చినాఁడనియు...భీష్ము నధమునిగాఁ జెప్పినారు. భీష్ముఁ డాపదిదినములలో దినమునకు 10 వేలను జంపినట్లు భారతము చెప్పుచున్నది. యుద్ధారంభమున వ్యూహములు పన్నుటలోనగు పనులపట్ల నెంతకష్టమో... పంతులుగారి కేమి తెలియును?...వ్యాసుఁడు బ్రాహ్మణుఁడుకాఁడని వ్రాయఁగలిగిన యీతఁ డెట్టిబ్రాహ్మణుఁడో తెలియకున్నది...వ్యాసాదు లధర్మముచేసినారని... వ్రాసినారు....నన్నయభట్టంతకంటె దుర్మార్గుఁడై పాండవుల న్యాయమును జేకొనియెననిరి. ఆతని కాపక్షపాతము రాజమహేంద్రుఁడు పాండవవంశస్థుఁడగుటచేతనని సమర్థించినారు. నన్నయ దుర్మార్గమునకు మఱికొన్ని హేతువులు చూపినారు. మూలమునఁ బాండవులును గుంతియు వనమునుండి మునులచే హస్తిపురికిఁ దేఁబడినప్పుడు పౌరులలోఁ గొంద ఱనుమానించిరఁట. అది నన్నయ తెనిగింపలేదఁట...పౌరు లనుమానించిరని...లేదు. "విస్మయం సమపద్యత" అని యున్నది. దీనికి వీ రనుమాన మరము చేసికొనిరేమో ! "పాండవులు భీతులై పలాయితులైరి" అని మూలమున నున్నదని వీ రనుచున్నారు...తండ్రి సంపాదించియుంచిన ప్రతిలో నున్నదేమో కాని యేప్రతి యందు నట్లులేదు. పురోచనునితో లక్కయింట నున్నప్పు డేసమయమున వాఁడు కాల్చునోయని

శ్లో. అస్మానపిచ పాపాత్మా నిత్యం కాలం పరిబాధతే
పురోచనభయాదేవ వ్యదధా త్సంవృతంముఖః.

అనియున్నది. దీని కిట్లువ్రాసినారు...తిక్కనకుఁ బాండవులయెడ నిట్టి సంబంధము లేకపోయినను నన్నయ పోకడల నతిక్రమింపలేకయో లోకప్రఖ్యాతినొందిన గాథలను మార్ప నిష్టములేకయో సంస్కృతముననుండిన దుర్యోధనపక్ష మంతగా నాంధ్రమున సూచింపలేదఁట. 'సంస్కృతముననున్న దుర్యోధనపక్ష మిది, ఇది మానినాఁడు,' అని వీరు వ్రాయలేదు. ఆవివర మిట నావశ్యకత లేక విరమించినారఁట. పై తప్పువ్రాఁతల కేమి యావశ్యకత వచ్చినదో ? ... తిక్కన ... ప్రఖ్యాతినొందిన గాథల మార్ప నిష్టము లేకయో యనిరి. అది యసత్యమైన గాథయైన లోకప్రఖ్యాతి నొందునా? సత్యగాథ గనుక లోకప్రఖ్యాతినొందినది. ద్రౌపది యగ్నిహోత్రమునఁ బుట్టిన మహాసాధ్వియని లోకప్రఖ్యాతి. దానిని నీయయ్య యేటఁగలుపలేదా? అట్లే తెగించిన వానికిఁ దడ్డే లింగము. సరే. తెలుఁగుకవుల నిద్దఱి నిట్లు చెప్పినారు. ఎఱ్ఱాప్రెగ్గడ విషయ మెత్తుకో లేదేమో ? అతఁ డనేకస్థలములఁ బాండవపక్షముగా వ్రాసి యున్నాఁడు. అట సాకులు కల్పించుట కేమియుఁ దోఁపలేదు కాఁబోలు ...

చ కులమును గోత్రముఁ విడిచి కూళతనంబున నెంతవారినిన్
తలఁపక ధర్మశాస్త్రములు తప్పని చెప్పుచుఁ దప్పుత్రోవలన్
[illegible] బ్రాహ్మ[illegible] [illegible]పాతకులంచుఁ [illegible]
తులువలు నారకవ్యథలఁ ద్రుంగకపోవరు దైవ మున్నచోన్.

—♦ ప్రస్తుత దుస్థితి ♦—

(నాగపూడి కుప్పుస్వామయ్యగారు)

మనదేశంబున నిటీవలఁ బ్రాచీనార్యసంప్రదాయాగతములగు ధర్మములును సదాచారములును శ్రుతిస్మృతిచోదిత నిత్యనైమిత్తికాది కర్మానుష్ఠానములును గురుదేవతాభక్తియు నార్యసాధుజనుల దెస [illegible] భావంబులును బూర్వులయెడ వినయాదరగౌరవంబులును మనము చూచుచుండఁగనే చాలభాగము నశించెను. ఎచ్చోటనో యెవ్వరియందో కానంబడుచున్న కడపటివియు వేవేగ నశించుచుండుటయు మనము కాంచుచునేయున్నాము – కేవలోదరంభరిత్వలోలుపత్వమే మెండుగాఁ గానంబడుచున్నది. ఈదుస్థితి యితరదేశంబులకంటెను నాంధ్రమండలమున మఱింత యెక్కువగాఁ గానఁబడుచున్నది. ఇది కరంబు శోచనీయంబనియు లోకులకు సర్వానర్థప్రదంబనియుఁ బెద్దలు తలంచుచు మనంబుల ఖిన్నులగుచున్నారు. ఈదురవస్థ మహానదీపూర్ణప్రవాహమువడువున మహాబలవేగములతో ననివార్యమై పైపై నలుముచు దేశమంతటను వ్యాపించుటచే దీనిం దొలఁగింపఁబూనుట కెట్టివారికి నలవికాదని యొఱింగి చింతిల్లుచు మిన్నకుందురు.

—♦ తృప్తిసంపాదనము ♦—

(నంజనగూడు శ్రీకంఠశాస్త్రులుగారు – శృంగేరిసంస్థానము దివాను)

కాలస్వభావముచే జనులం దధర్మప్రవృత్తి హెచ్చుచు వచ్చుటచేతను నీకారణముచేతనే సంఘమువారియందు దీర్ఘకాలమునుండి రూఢముగానుండిన నిర్బంధములు సడలుచు వచ్చుటచేతను ... దొరతనమువారును గావలసిన సాహాయ్యము నొసంగి ప్రోత్సాహముసేయుచు వచ్చుటచేతను నింతవఱకు ననేకులు సముద్రయానముచే ద్వీపాంతరవాసము చేసి వచ్చియున్నారు. ... వారు సంఘముచే వెలివెట్టఁబడక తమతమ కులములతో వ్యవహారము జరిగించుచున్నారనియుఁ గానంబడుచున్నది. ... ఇప్పుడు మనము పూర్ణకాముల మైతిమి ... యోజించిచూచినచో ధర్మలోపము గావించుచు ... ద్రవ్యసంపాదనము చేయవలెనను విషయమునం దపారముగాఁ బ్రబలియున్న యాశ ... మాత్ర మెల్లయెడలను వ్యాపించియున్నదే కాని ఫల మేమియు నస్మద్దేశీయులు పొందలేదని ధైర్యముగాఁ జెప్పవచ్చును ... దేశాంతరవాస తత్రత్యజన సహవాసమువలన మనదేశీయులం దింతవఱకు నామమాత్రముచేనైనను నంటుకొని

యుండిన ... శాంతిదాంత్యాది గుణము లన్నియు ... నాశముచేయఁబడినవి ... రాజస తామస ప్రధానములగు నహంకార మమకారాదు లపరిమితముగా బ్రాహ్మణులందు నాటుకొనినవి. ఈగుణముల ప్రభావముచే ... రాజులవిషయంబున మన ... కుండిన భావన వ్యత్యాసముఁజెందె ... మనవిషయమున రాజులకును బ్రీతి ... తగ్గుట సహజమే ... బ్రాహ్మణులయందుండిన ... రాజప్రీతి ... దగ్గుమన్న దను నమ్మకమువలన బ్రాహ్మణేతరు లెల్లరు ... బ్రాహ్మణుల నిందింపనట్లును ద్వేషించునట్లును నైయున్న మహాప్రయోజనమును సంపాదించిన ట్లయినది ... దేశకాల సహాయము యోజింపకయే యేదేశమందైనను నేకాలమందైనను నేపనినైనను జేసి ప్రయోజనముఁ ... బొందవచ్చునని నేడు నాశ ... హెచ్చుచుండుటచే ఖనిజముల తోనసే ... జీవనము జరుపుకొను ... దేశాంతరీయులం జూచి వారి ననుకరించుటచే మన సంపద నభివృద్ధిగావించుచు సుఖము ననుభవింపఁదగునను నమ్మకము ప్రతి మానవుని మనంబునను ప్రథమముగను వచ్చెను. దాని కనుకూలముగా దేశపు ప్రభుత్వము వారి సాహాయ్యమును బ్రోత్సాహమును నొసఁగూడినవి.

దీనివలనఁ జిరకాలమునుండి హిందూదేశమునందు ... జను లేవ్యాపారము చేయుచుండిరో యేమార్గమున ... జీవిక నెటు వేర్పరచుకొనుచుండిరో యావిషయమునం దనాదరము గలిగినది ... ద్రవ్యము నితరదేశస్థులకు మాటిమాటికి నిచ్చి ... యంత్ర సామగ్రులఁ దెప్పించున ట్లయినది ... మనద్రవ్యము ... మరలిరాదను నమ్మకము గలుగ వలసినదైనను నాయంశమును నిందుకేరియుఁ దలంపక నూతనమార్గావలంబనముచే ... ద్రవ్యము నార్జింపఁగలమను నీయభిమానము మనదేశీయులందు ... నిండియున్న ... ది ... వేఱొకదేశమునుండి ... ద్రవ్యము వచ్చి మనద్రవ్యమునందుఁ జేరనంగదా మన ... భాగ్యము హెచ్చినదని తెలియందగు ... ఇంతవఱకును గలిగిన యనుభవముచే నీఫలము నెవ్వరైనఁ జూచియున్నారా ? పోయినద్రవ్యము బయటనుండి రప్పించుకొను నుద్దేశముతోఁ జేసెడు ప్రయత్నము ఫలకారి కానేరదని తెలియుటయే లేదు. కావున నికనైనను మనదేశము విభవము బయటికిఁ బోకుండునట్లు నిరోధించుటయందు మాప్రయత్నమని కొందఱు చెప్పునట్లు కానంబడుచున్నది ... ఇంతవఱకును గల యనుభవములవలన దేశాంతరీయుల సాహాయ్యమును వారిచే సిద్ధపఱుపఁబడిన సాహాయ్యమును లేక మనదేశమువా రెవరైనను ... విదేశస్థులు జరుపువ్యాపారములను వారి మార్గమును విడిచి వేఱురీతిని జరిపియున్నట్లును దానివలనఁ బ్రయోజనమును బొందియున్నట్లును దెలియవచ్చియున్నదా ? ... వారిపగిది మనము నాచరింపవలయునను నాశతో మాత్రము చేయు ప్రయత్నమువలన ననర్థప్రాప్తియు నగునే కాని యర్థప్రాప్తి సంభవింపదు ... "గతానుగతికో లోకః" అనునటు లొకరిని జూచి మఱియొకరు పైఁబడి యల్పవ్యయముచే సాధింపఁదగిన యల్పకార్యమునందును ... హెచ్చుగా వ్యయము చేసి తాత్కాలికసుఖమును బొందుట కిచ్చగించుచున్నారు. దీనిచే ననేకజనులందు ... విస్తరించియుండు ... సంపద క్రమముగాఁ గొందఱుజనులమాత్రము చేరె ... దరిద్రులు మెండై దేశీయుల కష్టము హెచ్చెను. దరిద్రులందుఁ బెక్కండ్రు ... ప్రయాసతో ననేక కార్యములు చేసి ... స్వల్పప్రయోజనముచేతనే తృప్తినొంది జీవనము ...

నడపుకొనుచున్నారు. అట్టికార్యములను యంత్రసాహాయ్యముతోఁ జేసి యధికలాభమును బొందవలయునెడు నాసచేఁ గొందఱు వర్తించుటచే ననేకజనుల జీవికకు భంగమొదవి ... కష్టపడునటులైయున్నది ... మనుష్యుని శరీర మన్నమయమైనది. ఈశరీరమును రక్షించుటకును బోషించుటకును నాహారయోగ్యములగు పదార్థములే ముఖ్యసాధనములైయున్నవి. ... ద్రవ్యమును సంపాదించినవాఁడును ... బంగారు మున్నగువాని నెంతయైన నిచ్చి యాహారయోగ్యవస్తువులను సంపాదింపవలయు ... మనదేశీయులయుపయోగమునకుఁ గావలసిన పదార్థములను మనదేశమునందే యుత్పత్తి యగునట్లు చేయుచు ... శిల్పాదికళల వృద్ధిపఱిచి ... మనదేశపు సంపద బయటికిఁ బోకుండునట్లును ... వృద్ధినొందునట్లును జేయుటచే నీదేశపు జనులు సుఖమును బడయనగునుగాని యిప్పుడవిచారమూలముగా మనదేశీయులు చేయు వ్యాపారముల వలన నీప్రయోజనము నెంతమాత్రము నెక్కాలంబునను బడయలేగను నంశమును దీర్ఘదర్శు లంగీకరింపకపోరు. మఱియు నీదేశమందుఁ బూర్వకాలమువారు వర్ణాశ్రమాచారములను పేరుతోఁ గొన్ని నిర్బంధముల నేర్పఱచియున్నారు. ప్రకృత మానిర్బంధములకుఁ బ్రచారము లేకున్నను మిణుఁగురుఁబురువులవలె వాఙ్మాత్రములుగానైనను నవి మిణుకుచున్నవి ... కొందఱు ... సర్వానర్థములకు నిదియే కారణమైయున్నది కావున వర్ణాశ్రమధర్మము లను శబ్దప్రచారమునకును నవకాశము లేకుండునట్లు చేసినంగాని హిందూదేశ మభివృద్ధిగాంచ నేరదని చెప్పెదరు ... లోకమందొకతల్లికడుపునఁ బుట్టి పుట్టిననాఁటనుండి యేకవిధమగు నాహారవ్యవహారములచే బెంపఁబడిన ... సహోదరులందు స్వభావమగు ప్రీతియు నేకీభావమును స్థిరముగా నమరియుండుటనైనను జూచియున్న ... భిన్నాచారములచేతను జాతిభేదములచేతను జనుల కైకమత్యము... తప్పియున్నదని ... నమ్మఁదగును. ... పరస్పరానురాగము లేకుండుటకును నైకమత్యము లేకునికికిని రాగద్వేషాది గుణములు కారణమే కాని ... శబ్దమాత్రముతో నెచ్చటనో ... జీవించుచున్న వర్ణాశ్రమధర్మము లేమిచేయఁగలవు? దీని ప్రచారమును నిర్మూలముచేయుటకు బద్ధకంకణులైన మహనీయులు తమ యనుష్ఠానముచే ... చాలవఱకుఁ దమ సంకల్పమును సాధించియున్నారు. దానిఫలమే బ్రాహ్మణబ్రాహ్మణేతరులందుఁ గలిగియుండు సౌహార్దంబని చెప్పందగును.

కావున — తృప్తిసంపాదనమను సూత్రముమీఁద మన యిప్పటి యనుభవము ... విచారముచేయఁగాఁ బైవిషయము లసమంజసవాదములనియు యుక్తిరహిత వాదములనియు నభిప్రాయపడుట కవకాశము లేనందున ... మనయందు ... వృద్ధిఁ బొందుచున్న యాశను గ్రమంబుగాఁ దగ్గించుచుఁ దృప్తిని వృద్ధిపఱచుకొనుచు ... పూర్వాచారములందు ... నమ్మకముంచి యత్నముసేయు నెడల మనదేశము సంపద్భరితమై దేశీయులు సుఖము ననుభవింతురే కాని యేయితరప్రయత్నముచేతను సుఖము సాధ్యము కానేరదని తోఁచుచున్నయది.

భారతమహిళల స్థితి

(కమలాదేవిగారు)

... భారతదేశములోని ప్రస్తుతపు మహిళాలోకము ... స్థితికిఁ గొంతమట్టుకు పురుషులు కారణమని నేను నొప్పుకొందును ... నిర్దాక్షిణ్యముగాఁ జెప్పవలసివచ్చిన ... వే వంతులు ... మహిళలే కారణము ... పూర్వము పురుష లోకమే స్త్రీలను తమ యధీనములో నుంచుకొనవలెనను నుద్దేశముతో నహితముగాఁ బ్రవర్తించినఁ బ్రవర్తించియుండవచ్చును. కాని నేటికాలపుఁ బురుషులమీఁద నే నటువంటి యపవాదను వేయుట కెంతమాత్రము సమ్మతింపను. ఈకాలపుఁ బురుషులు స్త్రీల యభ్యున్నతి కన్నివిధములఁ దగినంత ప్రోత్సాహ మిచ్చుచునే యున్నారు. మన యభ్యున్నతి విషయములోఁ బురుషుల కెంత యుత్సాహ మున్నదో యంత యుత్సాహమే మనకుఁ గూడ నుండినట్లయిన మన మీపాటి కెంతో ముందుకు వచ్చియుందుము. నా యీ మాటలు సోదరమహిళలలోఁ జాలమందికిఁ గటువుగాను విపరీతముగాను గనఁబడ వచ్చును. కాని యున్నమాట చెప్పకపోవ నావలను. యథార్థస్థితి నున్నమాటను గప్పి పుచ్చుట యాత్మవంచనమే యగునది. నామాటలను యదార్థము చేసికొనుటకుఁ గూడ నేను సిద్ధముగానే యున్నాను ... స్త్రీజాతిపై మన కెంత యభిమాన మున్నదో యెవరికి వారే యోచించుకోవచ్చు. స్త్రీజాతిమీఁద స్త్రీలకే యభిమానము సున్నగా నున్నది ... ఎక్కడయిన నొకతల్లి ప్రసవించినదనిన పుట్టినదేది ప్రశ్న యాడపిల్లా మగ పిల్లవాఁడాయని. ఆడపిల్లయనిన నిరుత్సాహము. మగపిల్లవాఁడనిన నిరవధిసంతోషము. ఈభావనను నేను జాల స్త్రీలలోఁ జూచినాను. ఇది యెందుకువచ్చిన దురభిమానమో నేను జెప్పలేకుండ నున్నాను. ప్రపంచములోఁ బురుషు లెందరుండెదరో స్త్రీలు నందరుండవలెనని ప్రకృతి నియమము. అట్టిచో మగపిల్లలమాత్రమే యాశించుటలో నర్థమేమి? కోరినప్రకారము మగపిల్లలే పుట్టినట్లయిన నూటి కిరువది కంటె నెక్కువగా స్త్రీ లుండకపోదురు. ఇంతె కాకుండ నదేమిపాపకర్మమో కాని కన్నతల్లికి మగపిల్లలమీఁద నుండు ప్రేమ యాడపిల్లలమీఁద నుండుటలేదు. మగపిల్లలే పుట్టవలెనని యెంత యాశ? ఎంత యాత్రము? ఒక స్త్రీ నాశీర్వదింపవలసినప్పుడు మనవారే యేమని యాశీర్వదింతురో చూడుఁడు. అందఱును సుపుత్రవతీభవ యనెడివారే కాని యొకమాత్రమైనను సుపుత్రీవతీభవ యనెడివా రెవరును గనఁబడుటలేదు. మనజాతిపై మనకే యిటువంటి యల్పభావన యున్నప్పుడు మన కభ్యున్నతి రమ్మన్న నెక్కడినుండి రాఁగలదు? ... స్త్రీవిద్యకుఁగూడఁ బ్రస్తుతము పురుషులు తగినంత ప్రోత్సాహ మిచ్చుచునే యున్నారు. ఈ స్త్రీవిద్య కింకను నేమైన నాటంకము లున్న మన స్త్రీలవల్లనే. విద్యాభ్యాసమున కవసరమైన యెల్లమార్పులు నున్నప్పటికి స్త్రీలను దానిమీఁద నంతగా మనస్సు పోవుట లేదు. ఒకపిల్ల బడికిఁ బోవుచున్నదనిన నాపిల్లమీఁదఁ జుట్టుప్రక్కల యమ్మలక్కలందఱు వ్యాఖ్యానాలు విసరుటయే. ఆ వ్యాఖ్యానాల కంతమనుచు నుండదు. ఇటువంటి పరిస్థితులవల్ల స్త్రీలకు విద్య దూరమైపోవుచున్నది. నలుగురినోళ్లలోను బడుట యెందుకని ... బాలికలు పాఠశాలలకుఁ బోవుటయే మానుకొనుచున్నారు. ఈదుస్థితికిఁగూడ స్త్రీలే కారణమని నాయభిప్రాయము. చిక్కుమాలిన పేదన్న మనల దిగ

నీడుచుచున్నవి ... కొందఱు ... విద్యకోసమై హైస్కూళ్ళు కాలేజీలు మొదలైన వానిలోఁ బ్రవేశించుచున్నారు. వారిపోకడలను గొంతకాలము సావధానముగాఁ బరిశీలింపుఁడు. తప్పటడుగులు వేయుచున్నారని మీకే బోధపడును. ఎక్కడెక్కడి వేషభాషలనో యేయేదేశాల యలంకారాలనో యవలంబించుచుఁ దన్మూలముగాఁగూడ ననవసరముగా నలుగురిలోను నాలుగుమాటలు పడెడి స్థితి తెచ్చుకొనుచున్నారు వారు. విద్యాభ్యాసమువల్లఁ గ్రమక్రమముగా వినయము విజృంభించవలెనే కాని యీ తెచ్చికోలువేషభాషలెందుకో నా కవగాహన యగుటలేదు. ఈఫేషన్లవల్ల బాలిక లొకవిధమైన యహంకారాన కలవాటుపడుచున్నారు. అనవసరమైన యభిమానముల కగ్గమగుచున్నారు. ఈపరిస్థితులుకూడఁ బలువురి వ్యాఖ్యానప్రవంతుల కెదురొడ్డవలసివచ్చుచున్నవి. ఏతన్మూలముగాఁ జాలమంది తమ బాలికలకు విద్య చెప్పించుటకు జంకుచున్నారు. విద్యనేర్చిన స్త్రీ సంసారమును సరిగా నడుపునాయనెడి సంశయానకుఁగూడ నీపరిస్థితులే యవకాశ మిచ్చుచున్నవి. ఈగొడవ యంతయు నెందుకుఁ దెచ్చిపెట్టుకొనుచున్నట్లు? విద్యావతులైన మన సోదరీమణులుకూడ నితరసోదరీమణులవలెనే యొందుకుండరాదు? విపరీతమైన వేషభాషల నెందుకలవఱచుకోవలెను? స్త్రీజనమునకు సహజమైన నమ్రత వినయము మొదలైన సుగుణాలకు వా రేల దూరముకావలెను? ... ఈఫేషన్లు తమతోనే వదిలివేయుచున్నారా యనిన నదియుఁ గనఁబడదు ... బస్త్రీలలోఁ దాము నేర్చుకొనివచ్చిన ఫేషన్లను గ్రమముగాఁ బల్లెలకుఁగూడఁ బ్రాకించుచున్నారు. ఈ విద్యావతుల ఫేషన్లను జూచి వాని తళుకుబెళుకులకు మురిసిపోయి తాముగూడ వారివలెనే కనఁబడవలెనన్న మోజుతో విద్యాగంధ మెఱుఁగని పల్లెటూళ్ళ స్త్రీలుకూడఁ జాలమంది యీఫేషన్లకు దాసురాండ్రగుచున్నారు. విద్యాగంధ మెఱుఁగని వనితలు విద్యావతులైన సోదరీమణుల ననుకరించుట తప్పని నే ననుటలేదు. కాని యీవిషయములో విద్యావతులు తమ బాధ్యతలనుమట్టుకు మఱచిపోరాదని హెచ్చరింతును. తమ కన్ని యనుకూలములు నున్నవికదాయని యీ వల్లమాలిన ఫేషన్ల నవలంబించిన నవలంబింతురుగాక. కాని తమ యొరవడితో నితరు లెంతమంది క్రుంగిపోవుదురో వా రేమైన నాలోచించినారా యని నా ప్రశ్న ... విద్యావతులను జూచి యటువంటి యాడంబరముల కనుకూలమైన శక్తిసంపదలు లేని యవిద్యావతులుగూడ దూరదృష్టి లేక వారివలెనే మొదలుపెట్టి యెంతటికష్టనష్టములకు గుఱియగుచున్నారో మనలో నెవరైన నాలోచించినారా? స్త్రీలకలంకారప్రీతి యుండుట సహజమే. అందులోఁ దప్పుకూడ లేదు. కాని యదే తమజీవితపరమావధిగాఁ బెట్టుకొనుటమాత్ర మనేకానర్థములకుఁ గారణమగునని నేను జెప్పుచున్నాను. విద్యనేర్చుకొన్నందుకు ఫలితముగా మనలో నంటుకొనియుండు లోటుపాట్లు పోవలెనే కాని యనవసరమైన యాడంబరముల మన దగ్గఱకుఁ జేరనీయరాదు ... బాలికలకు ... ఏదోయొక సంబంధము నిశ్చయించుకొని వచ్చువఱకు మగవాండ్ర నొకచోటఁ గాలు నిలువనీయకుండఁ ద్రిప్పుచుండెడి సోదరీమణులు మనలోఁ జాలమంది యుందురు. ... పోరుపడలేక మగవాండ్రు త్రిప్పలు పడి యడ్డమైనవాండ్రను యాచించుచును దేవిరించుచును నుండిన నొక్కొక్కప్పుడు జాలి కలుగుచుండును ... వరదక్షిణపద్ధతికిఁగూడ స్త్రీలే ముఖ్య

కారణమని నేను ఘంటాఘోషముగాఁ జెప్పఁగలను. లంచమునకే గౌరవపుఁబేరు వరదక్షిణ. ఈవరదక్షిణవల్ల నెన్నెన్ని కుటుంబాలు మూలముట్టుగాఁ గూలిపోవుచున్నవో లెక్కలేదు. వరదక్షిణ లిచ్చుకోలేని కటికిదరిద్రుల గతి యేమి?

—• దేవాలయప్రవేశమునకు మద్రాసు సనాతనుల యసమ్మతి •—

హరిజన దేవాలయప్రవేశమునకుఁ గాంగ్రెసు మంత్రివర్గమువా రిచ్చుచున్న ప్రోత్సాహమును ప్రతిఘటించుటకును దానివిషయమై తమ యసమ్మతి తెలుపుటకును నిటీవల మద్రాసు తిరువల్లిక్కేణిలో సనాతను లందఱు నొక సభ గావించిరి. ఆసభకు వి. వి. శ్రీనివాసయ్యంగా రధ్యక్షత వహించిరి. అధ్యక్షులు ప్రసంగించుచు నిట్లు నుడివిరి:

ప్రజాభిప్రాయమును లెక్కసేయక మద్రాసుప్రభుత్వము దేవాలయములలో నవర్ణులకుఁ బ్రవేశ మొసఁగుటకుఁ జేయుచున్న తీవ్రప్రయత్నములు, నవలంబించుచున్న నిరంకుశవైఖరి రాష్ట్రమునం దంతటను దీవ్రసంక్షోభము కలుగఁజేయుచున్నది. హరిజనులు దేవాలయప్రవేశమునకుఁ దపించుచున్నారనియు నవి వారికిఁ దెఱవఁబడినపుడు తండోపతండములుగ వారు ప్రవేశించుచున్నారనియు హరిజనప్రవేశానుకూలవాదులు తెలుపు వార్తలు సత్యదూరములు. కంజీవరమునందు దేవాలయములోఁ బ్రవేశింపుఁడని కొంతమందిని బలవంతము చేసినను వారు నిరాకరించుట దీని కొక తార్కాణము... అవర్ణులకు సవర్ణులతోఁ దగిన హోదా నీయనిచో వారు హిందూమతము వదలిపోవుదు రని వా రనుచున్నారు. ఇట్లుఁ దెలుపుట యిస్లాం క్రైస్తవమతముల దాడికి హిందూ ముస్లిం నిలిచినసంగతి మఱచినట్లున్నది. వారిచర్య హరిజను లన్నము పెట్టుమనుచుండ రాళ్ళనిచ్చినటులున్నది. నేఁడు హరిజను లార్థికాభ్యున్నతి కోరుచున్నారుగాని దేవాలయ [illegible] నిర్బంధించుట యేల? దేవాలయములు పవిత్రస్థలములు. వాని పవిత్రతను సామాన్యులు వర్ణింపలేరు. దేవాలయము లందఱుఁ బ్రార్థన చేయు స్థలము లనియు నందువలన హరిజనులనుగూడ రానీయవచ్చుననియు ననుట యసమ్మత్తులు పలుకుమాటలై యున్నవి. నేఁడు దేవాలయములోఁ బ్రవేశించుటకుఁ దపించుచున్నారా? యుగముల తరబడి వచ్చుచున్న యాచారమును భగ్నము చేయ నెంచితిరా? దానివలన సవర్ణులను బాఱఁదోలఁగలరా యన్న విషయములు హరిజనులవల్లనుండి తేల్చుకోవలసియున్నది. దేవాలయప్రవేశమునకుఁ బ్రభుత్వము బిల్లు తెచ్చుచుండుట సిగ్గులచేటు.

దీని ఫలితము ముందు వారికేఁ దెలియఁగలదు. ఈబిల్లిదివఱకు దోషము చేసిన వారిని రక్షించుటకునై యున్నది. ధర్మకర్తలు చేయరాని పనులను బ్రభుత్వమువారు చేయుచున్నారు. ఈసందర్భమున నెన్నికల నెదుర్కొనుటకు వెళ్ళి ప్రజాస్వామిక ప్రభుత్వసిద్ధాంతములకు వ్యతిరేకముగఁ గాంగ్రెసుమంత్రులు గవర్నరుసహాయమును గోరి యార్డినెన్సు నమలుపఱుపఁజేయించుట పట్టి యఘాయిత్యకృత్య మనఁదగును. కాంగ్రెసుమంత్రులన్న వా రితరవిషయములలోఁ జేయుచున్న కార్యములయెడలను వ్యక్తిగతముగను మాకు గౌరవము గలదు. కాలము గడచినకొలఁది మంత్రు లధికార పదవులను మఱఁగి శాసనసభలోఁ దమకుఁ గల యత్యధికసంఖ్యాకబలముచే నెట్టికార్యము నైనఁ జేయఁగల మను నహంభావము తలకెక్కి యిట్టి చర్యలకుఁ గడంగుచున్నారు.

ఈకార్యముచే సనాతనులలో నెన్నడును గని విని యెఱుంగని ద్రోహకృత్యమును గాంచుచున్నారము. ప్రభుత్వమువారియొక్క యీసందర్భచర్యలను మనమందఱము సరి కట్టవలసియున్నది (ఆంధ్ర)

—• శాసనాశనిపాతము •—

(సాహిత్యవిశారద కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు.)

... నవనాగరకు లార్షమహారహస్యములం దెలిసికొనకయే సనాతనధర్మములు నిస్సారములని ప్రకటనము చేయుచున్నారు. గీర్వాణభాషాజ్ఞానమాత్రమైనను లేకయే యాప్తమహర్షినిర్ణయములు సాగించుచున్నారు. సర్వతంత్రస్వతంత్రులగు పండితు లుండ వారివల్లనుండి వేదమర్యాదలం దెలిసికొనకయే బాంకులయొద్దనో ప్రమాణము గాం జేకొని యీధర్మద్రోహములం జేయుచున్నారు. పెక్కుమాటలేల? మాటలు మొదలు కొని మంత్రులవఱకుం గల సంస్కర్తలెల్లరు నొక్కత్రాటితో సనాతనగర్వముల కుదిపోని యాపీరాదముండ నిరోధింప బ్రయత్నించుచున్నారు. వెనుక దానవపాలన మునం దపోయజ్ఞాది వైదికక్రియలు పాడుపడినవి. నడిమికాలమునం దురకల దౌర్జన్య మునం దివ్యమందిరవైభవములు నాశనము చేయంబడినవి. నేటి మంత్రిప్రభుత్వమున సనా తనమత సంపదలు దగ్ధము చేయంబడుచున్నవి. ఎలుంగే మడిని మేయందొడంగిన నాం డెవ్వరు పాలుముకాంచురు? ఏమి సేయంగలరు? పాలకవర్గమే ధర్మనాశనమునకుం బూనిన నాండు పాల్యులేమి చేయంగలరు? వ్యాఘ్రములకు గోవులు భయమందునట్లు సచివులకు సనాతనులు భీతిల్లవలసివచ్చె ... ఈ ... క్రొత్తపెగ్గడలు సనాతనదేవాలయ నియమ ములను బావనపాతివ్రత్యమర్యాదలను ఘనవర్ణధర్మములను దారుణములగు శాసనాశనిపాత ములచే హతమొనర్చుచున్నారు ... ఈమంత్రిప్రభుత్వము సనాతనులం బీడించు చున్నది. ఇదేటి రాజనీతియో? కాని యల్పసంఖ్యాకులగు హరిజనులం బాడంగొట్టికొను తలంపుతో నధికగణనాత్ములగు సనాతనసోదరుల విడంగొట్టుచున్నారు. నిలుకడలేని యీనవమంత్రపుసిరి సుడిలోంబడి తిరుగుట మునిగిన పిమ్మటం దమ యేలుబడి యెట్లు నెలంగొందునో తెలియరాకుండునా ? సనాతనసోదరమహాశయులారా! ఆపదలు శాశ్వత ముండంబోవు. కావున "యతో ధర్మ స్తతో జయః" అను విజయశంఖారావ మును నమ్మి నవీనశాసనాశనిపాతముల సరకుసేయక స్వధర్మనిర్వహణమునకు సర్వశక్తుల సమీకరించుకొనుచున్నాండను.

—• హరిజనులు తిరుపతికొండ యెక్కంగూడదు •—

హుబ్లీనుండి కొందఱు హరిజనులు...తిరుపతికి విచ్చేసిరి...కొండపైకిం బోవుటకు ప్రయత్నించుచున్నారను వదంతి ...వ్యాపించినది...కొంతదూరము పోయినవెనుక... కొండనుండి ప్రజలు దిగువకు వచ్చి దారిమధ్యను వారి నాపిరి ... కొండ మీఁదివార లతిత్వరితముగం గొండ నెక్కసాగిరి. వారిని వెంబడించి యాపిరి. తిరుపతి పోలీసు డిప్యూటీసూపరింటెండెంటు శ్రీ. వి. ఆ. రాజరత్నము మొదలియారుగారుం దిరు పతిదేవస్థానము పేష్కార్ శ్రీ. సి. అణ్ణారావుగారుం దదితరులు వారలకు మామూ లాచారవిషయములను దెలిపి...దిగిపోవుట మేలని హితబోధగావించిరి. హరిజనులు వెంటనే కొండమెట్లు దిగి ... హుబ్లీకిం బ్రయాణమైరి. (11-10-39 ఆంధ్రదినపత్రిక)

మంగళాచరణము

ఆ ఎవనివలన జగము లెల్లను బొడవొందు
నెవనియందు నునికి నెనయుచుండు
నెవనియందె మరల నిన్నియు లయమందు
నట్టిసత్స్వరూపు నాత్మ నెంతు 1

తే జ్ఞాత జ్ఞేయంబు వెండియు జ్ఞాన మనఁగ
ద్రష్ట దృశ్యమ్ము మఱియు దర్శన మనంగఁ
గర్త క్రియయును నటుపయిఁ గారణ మన
నెవనిచే నగు జ్ఞప్త్యాత్మ నెంతు నతని 2

తే నాకమున భూమి నానందశీకరమ్ము
లెవనివలన స్ఫురించు నీయెల్లభూత
ములకు జీవన మెవ్వనివలనఁ గలుగు
నట్టియానందరూపు నే నాశ్రయింతు. 3

సూత్రపాతనికావర్ణనము

చ పుడమి సుతీక్ష్ణుఁ డన్పరమభూసురుఁ డొక్కఁడు సంశయం బొకం
డెడఁదఁ గలంపఁగా బుధజనేడ్యు నగస్తిమునీంద్రుఁ జేరి పెం
పడరెడుభక్తితో నతనియంఘ్రులకున్ బ్రణమిల్లి ప్రీతుఁడై
యడఁకువమీఱ నిట్లనియె నాదరమేదురభాషణంబులన్ 4

తే ధర్మతత్వజ్ఞ! శాస్త్రవిద్వర! మహాత్మ!
సత్కృపాకర! మద నొక్కసందియంబు
కలఁచుచున్నది యద్దానిఁ దొలఁగఁజేసి
శిష్యుఁ డగునన్నుఁ జరితార్థుఁ జేయవలయు 5

ఉ కొందఱు మోక్షమున్ గనుటకున్ ధరఁ గర్మమె సాధనం బటం
చందురు, కాదు జ్ఞానమని యందురు కొందఱు, కాదు రెండునం
చందురు కొంద, ఱిందలి యథార్థమతం బెఱుఁగంగ నేరమిన్
గొందలమందె డెంద మిఁకఁ గోవిద! నిశ్చిత మెద్ది తెల్పవే 6

వ అనిన నమ్మునీంద్రుండు సంతుష్టాంతరంగుండై యిట్లనియె 7

శా. పక్షద్వంద్వము పక్షి కేగతి నభోభాగప్రచారంబునన్
దక్షత్వం బిడు, నట్లె కర్మమును జ్ఞానంబున్ దగం గూడియే
మోక్షప్రాప్తి ఘటించుఁగాని యుభయంబున్ గూడకే యొంటఁ త
న్మోక్షం బీయఁగఁజాల దందురు మహాత్ముల్ భూసురగ్రామణీ! 8

వ ఇయ్యర్థంబునఁ బూర్వవృత్తం బగు నితిహాసం బొక్కండు కలదు. వక్కాణించెద సావధానుండవై యాలింపుము తొల్లి యగ్నివేశ్యుం డను బ్రాహ్మణునికుమారుండు కారుణ్యుం డనువాఁడు గురుసన్నిధానంబున నధీతవిద్యుండై వేదవేదాంగపారంగతుండై గృహంబున కేతెంచి సంశయగ్రస్తమానసుండై నిత్యకర్మంబుల విడనాడుటయు నగ్నివేశ్యుండు కుమారుని నింద్యవర్తనంబునకుఁ జింతిల్లి హితాభిలాషియై యిట్లనియె. 9

మ. తనయా! వేదములున్ బురాణములు శాస్త్రంబుల్ సమగ్రింబు నే
ర్చిన విజ్ఞుండవు, నిత్యకర్మముల నీరీతిన్ విసర్జింపఁగాఁ
జనునే? దీన జనించుపాప మెటులన్ శాంతించు? నేకారణం
బున నీ వింతకు సాహసింతు? కలరూపున్ దెల్పుమా నాపుడున్ 10

వ కారుణ్యుం డిట్లనియె. 11

శా. యావజ్జీవము నగ్నిహోత్రమును సంధ్యాదేవతన్ నిత్యమున్
సేవింపన్ వలెనంచు వేద మొకచోఁ జెప్పున్, మఱొం డొక్కచో
నావేదంబె సుకర్మచేఁ బ్రజలచే నర్థంబుచే నైన మో
క్షావాప్తింగనఁ డొక్క త్యాగమునఁదక్కన్ భూసురుం డంచనున్ 12

కం ఈశ్రుతియుగమం దెయ్యది యాశ్రయణీయంబొ తెలియ కాకులమతినై
యీయాశ్రమ మేలా యని నే నశ్రద్ధన్ గర్మచయము నంత విడిచితిన్ 13

వ అనిచెప్పి మిన్నకున్న కారుణ్యుం గాంచి గురుండు మరల నిట్లనియె 14

తే. ఒక్కకథ నీకు నుడివెద నోయి పుత్త్ర!
సావధానంబుగన్ దాని నీవు వినుము;
అవగతము చేసికొమ్ము తదర్థ మెల్ల
నవల నీయిచ్చవచ్చినయటు నడువుము 15

ఉ. శ్రీకరకిన్నరవ్రజనిషేవితమై శిఖజాలరమ్యమై
నాకధునీప్రవాహజలనందితసర్వసుపర్వబృందమై
లోకవిలోక్యమౌ హిమశిలోచ్చయశృంగమునందు నామశీ
లాకృతిరేఖలన్ సురుచియౌ నొక యచ్చర తా నిషణ్ణయై 16

వ. అంతరిక్షంబున నరుగునింద్రదూతం గాంచి యతనిం బిల్చి యెట
నుండి యెట కేగెద వని యడుగుటయు నతం డిట్లనియె. 17

మ. విను మోతన్వి! యరిష్టనేమి యను పృథ్వీజాని రాజ్యంబుఁ బు
త్త్రున కర్పించి విరక్తచిత్తుఁడయి యెంతో నిష్ఠతో గంధమా
దనమందున్ దపమాచరించుటయుఁ దత్కార్యంబు సాధించి వ
జ్రిని జేరం జనుచుంటి నే నిపుడు తద్వృత్తాంతమున్ దెల్పఁగన్. 18

తే అనిన నచ్చరలేమ యిట్లనియె, దేవ!
అతనివృత్తాంత మేమి నా కానతిమ్ము
వినవలతుఁ గానఁ గరుణించి వేగిరపడ
కెల్లవృత్తంబు వివరింపవే మహాత్మ! 19

చ అన విని దేవదూత యను, నమ్మ! సవిస్తరరీతిఁ దెల్పెదన్
వినుము సమస్తవృత్తమును వీనులవిందుగ నట్టు లానృపుం
డనుపమనిష్ఠమైఁ దపమునందు నిమగ్నత నుండ నొక్కనాఁ
డనిమిషవల్లభుం డిటుల నానతి నా కొసఁగెన్ దివంబునన్ 20

శా ఓవార్తాహర! అప్సరోగణసముద్ద్యోతంబు దివ్యంబు నా
నావాదిత్రసమన్వితం బగువిమానం బిద్ది గొంపోయి ది
వ్యావాసం బగుగంధమాదననగంబం దుండుదీవ్యత్తప
శ్శ్రీవిభ్రాజ దరిష్టనేమినృపునిన్ శీఘ్రమ్ము దర్శింపుమా 21

తే అట్లు దర్శించి వేణుమృదంగతాళ
వాదనాదుల నతని వినోదపఱచి
స్వర్గభోగంబు లనుభవింపంగఁ దోడి
తెమ్ము నాయాన నమరావతికి బిఱాన. 22

ఉ. అంత మహేంద్రు నాజ్ఞ వెస నౌదలఁదాలిచి తద్విమానమున్
గాంతసువస్తుశోభితముఁ గైకొని వేగ నరిష్టనేమిభూ

కాంతునిఁ జేరి యాతనికి గ్రక్కున శక్రుని యానఁ దెల్పఁ దా
నెంతయు సంశయించి ధరణీశుఁడు నన్ గని పల్కె నీగతిన్ 23

క. అనఘాత్మ ! స్వర్గమందలి గుణదోషంబుల నెఱుంగఁగోరెద వానిన్
వినిపింపుము విని నాకున్ మనసైనవిధాన నే నొనర్చెద ననుడున్

వ. నే నిట్లంటి రాజర్షిచంద్రమా ! అవధరింపుము స్వర్గంబున నల్ప
పుణ్యసమగ్రతవలన నధికసౌఖ్యం బనుభవింపంబడు ఉత్తమపుణ్యం
బున నుత్తమస్వర్గంబును మధ్యమపుణ్యంబున మధ్యమస్వర్గంబును
గనిష్ఠపుణ్యంబునఁ గనిష్ఠస్వర్గంబును సిద్ధించును గాని తదితరంబులు
లభింపవు వెండియు, 25

తే పరులయుత్కర్షఁ గాంచ నోర్వమి జనించు
సముల సామ్యంబుఁ గనుగొన స్పర్థ కలుగుఁ
దక్కువగువారిఁ జూడ సంతసము తోఁచు
క్షీణపుణ్యుల కెప్పు డక్షీణపుణ్య ! 26

తే నాకగతుఁ డైనవాఁడు తల్లోకమందుఁ
బుణ్య మెప్పుడు క్షీణమై పోవు నపుడె
మర్త్యలోకంబునకు వచ్చు మనుజుఁ డగుచు
స్వర్గమందలి గుణదోషవర్గ మిదియ 27

చ అనిన నరిష్టనేమి యను నట్లయిన న్దివిదివంబు నొల్ల నో
ఘనుఁడ ! భవద్విమానమును గైకొని వచ్చినరీతి నీవు శ
క్రునికడ కేగుదెమ్ము, కయికొమ్ము నమశ్కృతకమ్ము, వేఱురీ
తినిఁ దలపోయకుండ నల దేవశిఖామణికిన్ వచింపుమా 28

కం ఏనింక నీయశుద్ధం బైనతనువు నుజ్జగింతు నత్యుగ్రతప
శ్శ్రీనియమధారణంబునఁ బూనిక సర్పంబు కుబుసమున్ విడుచుగతిన్

వ. అనిన నేనును సత్వరంబుగ సంక్రందను సన్నిధికిం జనుదెంచి వృత్తాం
తంబు యథావృత్తంబుగ నివేదించి యచ్చటి సభాసదుల కచ్చెరువు
గావించితి మహేంద్రుండును మరల నన్నుం గని మృదుమధుర
భాషణంబుల నిట్లనియె. 30

సువాసినులుగ నున్న నాఁటి సౌకర్యములు కొన్ని వితంతుల కమరఁజాలవనుట నిక్కము. సౌశీల్యముగలవార లట్టి తుచ్ఛసుఖముల మఱచి తమ వ్రతనియమములచేఁ దృప్తినొందుచుండఁగలరు. దుశ్శీలలు తమ కోఱికల గుణించుకొనుచుఁ జింతాసముద్రమున మునిఁగి తుద కధోగతిపాలగుదురు. ఇట్టివారిం గాంచి దయారసపూరితులమని తలంచువారలు కొంద ఱీ పునరుద్వాహఖండన మతి క్రూరమనియు మానవజాతికి హైన్య మాపాదింపఁగలదనియు నుడువుచుందురు. సుఖదుఃఖములు మనోజనితములని యెల్లరు నెఱుఁగుదురు. వ్రతనియమము లలవడినవారి కేదేని వ్రతభంగము కలిగినప్పుడు సంభవమగు విచారమును గష్టమును మరణ మాసన్నమైనను గలుగ నేరదు. మన ఋషిపుంగవులును బాలవితంతువులం గూర్చి నేఁటి దయారసపూరితుల మనుకొనువారికంటె నధికదయారసభరితులని తద్భావములఁ దెలియఁగోరువారి కెల్లరకు విదితముకాఁగలదు. ఆధునికులు మితకాలవ్యాప్తమగు వైవాహికసుఖములను మాత్ర మెఱుఁగుదురు. మన పూర్వఋషులు శాశ్వతానందసంధాయకములగు మార్గముల నెఱిఁగి తాత్కాలిక మనపేక్షణీయముగ నిరసించి శాశ్వతసుఖసాధకముల బోధించియున్నారు. జన్మాంతరపుణ్యవిశేషముచే నందిన యీపదవి తొలఁగించికొని యధోగతిం బూనుట కొల్లని స్త్రీలకు మాఱుమనువు నింద్యముగఁ దోఁచకమానదు. తక్కువజాతులవార లనేకు లీయాచారమును బరిపాటిగ నవలంబించుచున్నారు. ముక్త్యపేక్ష వదలి కామనివృత్తి చేసికొన నిచ్ఛయించువార లట్టి తక్కువజాతులం గలసి కృతకృత్యులగుట కేయాటంకమును లేదు. పుత్త్రులే సర్వస్వమని తలంచు తల్లిదండ్రులే భావిసుఖాపేక్షచేఁ జదివించుకాలమున నిద్రాహారవిహారములనుండి వారి మనంబుల మరలించుచు నెన్నియో ప్రయాసములపాలు గావించుచుందురు. తల్లిదండ్రులు తమ ప్రేమైకస్థానములగు పుత్త్రుల నిర్బంధించుటయు వా రందుల కంగీకరించి లోబడుటయుఁ గలుగుచున్నది. ఈవిషయముల నెఱుంగఁజాలనివారిది క్రౌర్యమని తలంపవచ్చుం గాని పుత్త్రులు విద్యావంతులై సుఖమును బడయుటకే తల్లిదండ్రులు వారి నట్లు నిర్బంధించుచుందురు. అటులనే కించిత్కాలకష్టమున కోర్చిన శాశ్వతసుఖము నందవచ్చునని తలంచి మన ఋషిపుంగవులు తల్లిదండ్రులకంటె వితంతువులయెడ దయాకలితహృదయములతోనే యట్లు నిర్ణయించియున్నారు. ఇటుల నింకను జెప్పఁబూనిన నెన్నియో దృష్టాంతము లుండును. ఎట్టివిషయములందు మనబుద్ధిని బ్రసరింపఁజేసినను వేగముగఁ బాఱుచుండును. భాగవతమున సీ. రథము దేహంబు, సారథి బుద్ధి, ఇంద్రియ గణము గుఱ్ఱములు, పగ్గములు మనము...అని చెప్పఁబడియున్నది. సారథితోలు మార్గమున నశ్వములు పరుగెత్తునట్లు బుద్ధి ప్రేరేచు మార్గమున నింద్రియములు నడచుచుండును. మనోబలముచే వానిని స్వాధీనమం దుంచుకొనఁగలవారి కేదియుం సులభమే. జన్మాంతరసంస్కారాదు లెఱుఁగని మతాంతరు లీవిషయమును సమగ్రముగ దెలిసికొనుట కవకాశము శూన్యము. మతరహస్యములును ధర్మసూక్ష్మము నెఱిఁగిన వార లీవితంతూద్వాహప్రేరణ మొక కర్మప్రోత్సాహమని

తలంపకమానరు. మన మతాచారలోపముల నెన్నువారు తమదేశమతాచారలోపముల నిచట నెన్నకుండుట స్వాభావికమే. తదీయవివాహములను వరాన్వేషణంబున నవివాహితలగు జవరాండ్ర చర్యలను దంపతుల వివాదములను వివాహభంగాభియోగంబులను గానీన కుండ గోళక కరుణాలయంబులను విపులముగ మనసభలయందు వెల్లడించునెడల మనయువతులలో నతిమూర్ఖతగలవారైన నాయాచారము లతిగర్హ్యము లని నిరసింపక మానరు. మనవారును గొందఱు మతాంతరాభిప్రాయముల నేకీభవించి యుపన్యాసములిచ్చుటయు వెనుకముందు విచారింపక వారి వేషభాష లవలంబించి తదనుకరణము శ్రేయస్కరమని తలంచుటయు నధికతరగుణగ్రహణపారీణత కాఁజాలదు. ఈశ్వరనిర్ణయముయొక్కయు సృష్టివైచిత్ర్యముయొక్కయు రహస్యము నెఱుఁగఁజాలని మనము వానియందు లోపములుండునని తలంచుచుందుము. ఇది ప్రపంచవాహినీ నైజము. మన ఋషు లనుభవముచే సర్వమార్గముల నుత్తమోత్తమములగు వానినే మనకు నిర్ణయించియున్నారు. సమబుద్ధిచే యోచింపఁగలవా రందఱికి నిది నిశ్చయమని తోఁపకమానదు. అనుకూలదాంపత్య మెట్టివివాహములందుఁ బ్రబలుచున్నదియు స్వయంవరవివాహములందు వధూవరులు పడుకష్టములును జేయుచుండు పనులును వ్యభిచార మెట్టివారియం దాధిక్యము నందియున్నదియు వితంతువులలో వివాహేచ్ఛగలవారి సంఖ్య యధికమైనదియుఁ గానివారిసంఖ్య యధికమైనదియు వివాహము కానందున నలవడు స్వభావముచేఁ బీడింపఁబడువారి సంఖ్య యెంతయైనదియుఁ గనిపెట్టి లెక్కలు తేల్చి రెంటను దారతమ్యము చూపఁగలిగిన శూరాగ్రేసరులు వెలువడునాఁటికి మనయాచారము లుత్తమోత్తమము లని ధ్రువము కాఁగలదు.

ఇప్పుడు నాగరకాగ్రగణ్యులమని మనకు బోధయొనరించువా రప్పటికిఁ దమ తప్పు కనుగొని మనంబుల మరలించుకొనఁగలరు. తమ మతమే మంచిదనియు నన్యమతము లెల్లఁ గల్లయనియుఁ దలంచువారినే మనవారు మతపాషండులని చెప్పుచుందురు. ఏతాదృఙ్మతావలంబులే పరమతసహిష్ణుత లేనివారై స్వమతవ్యాప్తికొఱ కెన్నియేని పాట్లు పడుచుందురు. శ్లో. యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహం। మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః - అను గీతావాక్యముచే మనమతము సర్వసమ్మతము. మతాంతరుల కిట్టి యవకాశము లేదు. వెయ్యి సం॥ ముల నుండి మనదేశము పాలించుచున్న మహమ్మదీయులును క్రైస్తవులును నిట్టి మతావేశపీడితులు. వారి విద్యావివాహాది విధులు మనకు భిన్నములు. వారియం దస్మద్దేశీయవిద్యాపారంగతు లరుదు. మానవస్వభావము ననుసరించి స్వమతాచారవిధు లుత్తమమని వారు తలంచుచున్నారు. మనవారియం దనేకు లాత్మీయాచారవిధు లెఱుంగక రాజకీయవిద్యాచారవిధులం దాటితేటియున్నారు. బుద్ధిమదగ్రేసరులగు వీర లన్యమతరహస్యము లెఱుఁగుచు దేశాంతరు లొనరించు వివాహవిశేషముల గుఱించియు దంపతీవివాద ఫలితములను గుఱించియు ననాథశిశుశరణాలయస్థాపనలం గూర్చి

యు విచారించఁగలిగినప్పు డిప్పటి స్వమతవిద్యాబోధకుల మార్గమును వదలి వర్తమానపత్రికలందును సభావేదికలందును దమ ప్రాగల్భ్యముకోలఁది మనపూర్వాచారపరిచారమునకుఁ దోడ్పడువారగుదురు. పరమతదూషణ మెంతమాత్రము సహింపని మన వైదికసిద్ధాంతవేత్త లుత్తమోత్తమజ్ఞానారూఢులై సర్వోత్కృష్టపదంబు నధిష్ఠించియుండియు నిక్కాలంబునఁ దన్మహత్త్వ మెఱుంగఁజాలని మతాంతరాధికారబలంబుచే నీచదశ ననుభవించుచున్నారు. కారణాంతరములచే ద్రవ్యలోపమునందిన సత్కులీనుఁడు నీచక్రియాచరణ మొల్లనిలాగున మనపండితు లట్టి దేశాంతరాచారము లవలంబింప నొల్లకున్నారు. తద్దూషణ మొనరించుటకును సాహసింపరు. స్వమతాచారోత్కృష్టత మతాంతరులకు బోధపఱచి నైజతన్మతవిముఖత్వమాపాదింపను సమకట్టరు. భారతవర్ష మతశాస్త్రముల కిపుడు నీచదశ వర్తిలుచున్నది. వందల సంవత్సరములకుఁ గాని మార్పునొందదు. మరల మన దేశీయగ్రహము లుచ్చస్థానముల నలంకరించునాఁటికి యథాపూర్వగౌరవాధిక్యము పునరుద్ధారము కాఁగలదు. నిదాఘంబున క్షుద్రజంతుకలుషితంబగు మహానది ప్రావృట్కాలంబున మదగజావగాహంబగుట సిద్ధమేకదా ! ఎంతయెండ కంత వాన. ఇప్పుడు మన మెంతనీచదశాపతితుల మగుచున్నామో దానికిఁ బదిరెట్లధిక గౌరవము నందఁగల మంచికాల మాసన్నమగును. నాఁటికి మన యువజనులెల్లరును నీతిమార్గ మవలంబించి యుక్తప్రవర్తనశూరు లగుదురు. ఆక్షేపణ లన్నియు నడుగంటును. మన పూర్వాచారము లన్నియు స్తోత్రపాత్రములగును. వేదశాస్త్రప్రామాణ్యము సర్వజనసమ్మతమై యుండును. స్త్రీజను లెల్లరు నుత్తమమార్గ మెఱిఁగి పురుషోత్తములు కాఁదగు పుత్రులఁ బడయుదురు. వారలే దేశమతాచారోద్ధారక లగుదురు.

ఆరోగ్యము

క. భాగ్యము భాగ్యమ్మన నా
రోగ్యము భాగ్య మగుఁగాక రొక్క మగునె? ఆ
రోగ్యము తప్పినయప్పుడు
భోగ్యమ్ములు కాని భాగ్యములు వ్యర్థ మగున్.

లోకమున నెల్లవారికిని భాగ్యభోగ్యములపైఁ గోరికలుండుట సహజము. కాని సమస్తభాగ్యములకంటె నారోగ్యభాగ్య మధికమైనదని పలువురు గుర్తెఱుఁగుదురు. ఎంతవివేకము కలవారైనను దమ కారోగ్యభంగము కలిగినప్పుడు కాని యీనిజము సరిగ నెఱుఁగఁజాలరు. అట్టితరుణముల మానవులకుఁగల సమస్తభోగభాగ్యములును వ్యర్థములని ధ్రువముగఁ దోఁచును. కావున నితరభోగభాగ్యములకంటె నారోగ్యభాగ్యము మొదటిదనియుఁ దక్కినసంపదలన్నియు దానికి లోఁబడినవనియు నెల్లరుఁ దెలిసికొని తమ కారోగ్యము చెడకుండునట్లు సంచ

రించుట మొదటిపని. అన్నిటికంటె నారోగ్యవిధుల నెఱింగియుండుట యత్యావశ్యకమైనను దీనిం జదివి మననముచేసికొనుటయుఁ దద్విధుల నాచరింపఁ బూనుటయుఁ జదువరులకు విసుగుగ నుండవచ్చును. అధ్యాయాంతములందువలె నిందు రసోచితకథాసందర్భము లొప్పుచుండవుగావున నొక్కసారియైన నావకాశముగఁ జదువుఁడని ప్రార్థించుచున్నాను. ధనవంతులు తమ ధనమెల్ల వెచ్చించియు నారోగ్యసంపాదనము చేసికొనఁజాలరు. ఆరోగ్యసంపాదన సామర్థ్యము ధనమునకు లేదు. కావునఁ బ్రతివారు నారోగ్యనియమముల నెఱింగియుండి సాధ్యమైనవఱకుఁ దద్విధుల నతిక్రమించకుండ జరుపుకొనుచు నారోగ్యవంతులయి సుఖముగఁ గాలముగడపుట పరమావశ్యకము. మన యవయవముల నెచ్చటనేని యొక కురుపులేచినను గించిత్తుగ దెబ్బతగిలినను సర్వావయవములును నుపయోగించుకొనఁజాలకుండుటయు ముఖ్యముగ బాధగలిగినభాగ మెంతయుపయోగముగ నున్నదియుఁ దెలిసికొనఁగలుగుదుము. అటులనే మన యారోగ్యము చక్కఁగ నున్నంతకాలము దానిమహిమను గనుఁగొనఁజాలము. అది చెడినపుడు కడుపునిండఁ దిండితినఁజాలకయుఁ గంటినిండ నిద్రపోఁజాలకయు విచారపడువారు మఱియు నేయితరమహాభోగము లమరియున్నను దమవిచారమును నివృత్తి చేసికొనఁజాలరు. కావున సర్వప్రయత్నములచే నారోగ్యము చెడకుండఁ గాపాడుకొనుచుండుట విధి. ఆరోగ్యనియమము లెంతగ నాచరించిన నంత మేలు. ఎంతగ నెఱింగియున్న నంతమంచిదని యొకనాఁడు కృష్ణాబాయి చదువుచుండఁగ లోపలినుంచి యరుదెంచి,

జగదంబ:– ఈదినము దేనినిగూర్చి చదువుచున్నావు? నన్నుఁగూడ రానిమ్ము.

కృ:– అత్తగారూ! ఇప్పుడే మొదలుపెట్టినాను. రండు విందురుకాని (అని చదువఁదొడఁగెను.)

లోకమున దినదినముఁ జచ్చెడివారలలోఁ బెక్కండ్రనారోగ్యముచే నాత్మహత్యగావించుకొనువారలే కాని కాలముతీఱి మృతినొందుచుండువా రరుదు. ఈవాక్యమును వినినవారి కెల్లరకును వింతగఁ దోఁపకమానదు. కాని యిది సత్యదూర మేమాత్రము కాదు. ఆరోగ్యశాస్త్రము ననుసరించి శరీరమును గాపాడుకొను పట్టుదలగల యొకవృద్ధునికడ కేగి నీకు మరణ మెపుడని యడుగఁగ నతఁడు తనకు వైద్యునితో నవసరము కలిగినప్పుడు సంభవించునని ప్రత్యుత్తరమిచ్చెను. ఎన్నటికి వైద్యునితో నవసరముకలుగనే లేదాయని మరలఁ బ్రశ్నింప నిప్పటికి 16 సం॥ లకుఁ బూర్వ మొకతూరి సంభవించెనని మాఱుపల్కెను. ప్రపంచమున దీర్ఘాయుష్యముకలవారి చరిత్రి విచారించఁగా నిన్నూఱేఁడులు సుఖముగా జీవించినవారుం గలరనియు నావయసునను వారు పనిపాటులుచేయు సామర్థ్యము కలిగియుండిరనియుఁ దెలియఁగలదు. వారి దీర్ఘాయు రారోగ్యకారణ మరయ నరయ సాధారణభోజన కాయకష్టములని ధ్రువపడినది. మంచి గాలియెండల యనుభవముచే బీదల కాయుర్భాగ్య మధిక మగుచుండును.

విశ్వనాథము తుది యుదంతము

మా గాని సాగుబడి యెక్కువగుటనో యేమో మాగ్రామమున మశక బాధ మతియెంత. అందును మాయిల్లు విశ్వనాథము ధర్మాన దేవాలయమగుటచే వీని వేశ్మమునం బోలె నంబారుపిడుజాల నామమునకే లేమిగాని దోమలుమాత్రము వాములు వాములు. హార్మోనియములులేని కొఱఁత యాత్మీయసంగీతముచేతనే యవి తీర్చెడిని గాని మైనిండ సాలువులు గప్పుకొనినను జొచ్చి లోపలికిఁ జుఱుకుచుఱుక్కునఁ గఱచుచుండును. వాని వధించుటకు వేనికిని వశముగాదు. ఇంకను మాయింటిలో నెలుక లింతకన్న నెక్కువ యేఁచెడిని. బండలు పఱచి సిమ్మెంటుచేసిన భవనమైనను బ్రద్దలుగావించెడిని. ధాన్యపు బస్తాలను దక్కనీయవు. వధ్యస్థానములని బుద్ధ్యనుమితము లగుటఁగాఁబోలు బోనులుపెట్టినను వానిలోనికి వచ్చిపడవు. వశముగాకయో యేమో వానిమాత్రము వధింపవుకాని పిల్లులుగూడ నిల్లు కొల్లపెట్టెడిని. పాలుఁ బెరుఁగు నెయ్యి బాలకులకుఁ బాలకులు పెట్టవలెఁగాని వీనికి వేరను బెట్ట నవసరము లేకుండనే వీలైనప్పుడెల్లఁ జాలినంత దొరకుచుండును. కొట్టుదమన్నఁ జిక్కవు. పైపెచ్చు పిల్లిబ్రహ్మహత్య. కుక్కలుగూడ మిక్కుటము. పెంపుడుకుక్కలవలె వచ్చి కొంపలోఁ జొరఁబడుటయే. అదనైనప్పుడెల్ల నన్నాదికము హరించుటయే అర్ధాంగియు నర్భకులు నగుపడినప్పు డవలఁ దోలుచుందురుకాని యేగ్రంథము చదువుకొనుచునో యేమ్యాటరు వ్రాసికొనుచునో నేను బంచలోఁ గుర్చీపైఁ గూర్చుండి యుండియుఁ దన్మయతచేఁ దదాగమనము కని పెట్టనే పెట్టను. అటువంటి యప్పుడెల్ల నవ్వాని పంట పండినదనవలసినదే. ఇంతియే కాక యీవేఁపులు మిద్దెమీఁదఁగూడ గ్రుద్దలించుచుండును. అస్మదీయమగు మిద్దెమీఁదినుండి యన్యుల మిద్దెమీఁది కరుగుచుఁ బందిరియంతయు భంగముచేయుచుండును. కొట్టుటకుఁ జిక్కవు. మశక శునక మూషక మార్జాల చతుష్టయము మమ్ము నిట్టు బాధపెట్టెడిని. వీనికిఁదోడు విశ్వనాథము విప్రలాపములు పంచమ మగుటకుఁ బరితపించుచున్నవాఁడను. పంచవిధైతత్ప్రతిపక్షుల పనులును ముంచుకొనిపోయెడి దేమియు లేకున్నను నహరహః క్రియమాణములగుట నప్పటికప్పు డొక్కింత యనుతాపమునకు హేతువులగుచున్నవి. అగుఁగాక. నిత్యముఁ జచ్చువాని కెవ్వఁ డేడుచు నన్నట్టు లను దినక్రియమాణములగుట నవియుఁ బరిపాటియైనవి.

నేను వ్రాసెడి తన చరిత్రలోని యొక్కొక్క విషయమున కొక్కొక్క పెండ్రిక విశ్వనాథము పెఱికివేయుచున్నాఁడు. ప్రకటింప దొరకొనిన స్వకచరిత్రలోఁ బరంపరాగతుఁడగుటఁ బరిహరింపరాకకాని నేను వీని చరితము విలిఖించుట వేఁపి మున్నగువాని చేతం బోలె వేఁచఁబడుటచేఁ గాదు. ఆరంభించినదాన యథార్థము వ్రాయవలసివచ్చెను. విశ్వనాథమున కది వెగటై పెండ్రికలు పెఱుక మొదలుపెట్టెను. వచోఽపరాధములే వానివి మెండు. అవియే వెల్లడింపఁబడియెడు. వెల్లడింపఁబడినదానికెల్ల పెండ్రిక యొకటి పెఱుకుటచేతనే కాఁబోలు విశ్వనాథము నీరోముఁడై బోరమును బోలఁదొడఁగెను. ఊర్ధ్వమంతయు నుత్తదగుట నధోరోమముల కాశింపవలసెను. అస్మత్ప్రకటీక్రియమాణాంశముల నంత చులుకనచేసి యధోరోమములదాఁక నరుగుటతోడనే విశ్వనాథము నన్ను విడువలేదు. పూర్వపక్షములు ప్రకటించునఁట. ఇదిగో వ్రాసితిమి, అదిగో వచ్చెఁ గల్పవల్లిలో నని యిదిగో బూచి యదిగో బూచి యని పెద్దలు పిల్లలం బోలె బెదరించుచున్నాఁడు. కేవలము వీఁడే యైన నేవంవిధభాషణ

షులు రావుకాని వాలాలుపట్టుకొని వ్రేలాడుచున్నాఁడు. పంక్తిముఖునంతటివానిఁ బయోధిచతుష్టయమున ముంచిన మర్కటవాలమైన మనవాని మనసు తీఱుచుండెఁగాని చిక్కనది కుక్కురవాలము. కుక్కతోఁక పట్టుకొనియే గోదావరి నీఁదఁదలఁచెను. వేలు లక్షలుగా నున్న విద్వద్విశ్వబ్రాహ్మణసంఘముతో వివదించియు వ్యవహరించియు బ్రాహ్మణ్యవిషయమై ప్రభుత్వమువారిచేఁ బ్రతికూలమైన తీర్మానము చేయించి జగత్ప్రసిద్ధముగా నది స్వర్ణకారవ్యవహారమను పేరి చరిత్ర వ్రాసి ప్రకటించిన సంఖ్యావంతుఁడు వీఁడు. ఉన్నతన్యాయాధికారుల వ్రాఁతలఁగూడ నున్న లోపము లెన్నియున్న యుద్దాముఁడు. ప్రతిపక్షపత్రికలగు ప్రబోధిని శ్రుతిధర్మసంజీవిని గోలకొండ మున్నగువానిని బ్రతిఘటించినపత్రికాధిపతి, భాషావిషయమునను మతవిషయమునను బలువుర నెదుర్కొని బదులువ్రాయు పండితుఁడు. అట్టివాఁడు వ్రాసిన యంశములపై నాకతాయివాలాలచే నపభ్రంశము లేవో వ్రాయించుటకు విశ్వనాథము వేడ్కపడుచున్నాఁడు. స్వర్ణకారవ్యవహారాదుల సవిమర్శముగా ఖండింతుమని పంచాననాదులలోఁ బ్రకటించియు జి. యస్. బీ. సరస్వతీ స్వామి లోనగు జగత్ప్రసిద్ధులే చివరకుఁ జేతఁగాక విడిచిరికాని శ్లో. మహాగజాః పలాయంతే మశకానాంతు కా కథా యన్నట్లు వాలా లిఁక వ్రాయును గాఁబోలు ? ఎగ్గాడుచు నన్నవో వ్రాయుదురుగాక. ఎన్నినెలలు వ్రాయుదురో యిదియుఁ జూతము. క్రొత్తబిచ్చగాఁడు ప్రొద్దెఱుఁగఁడన్నట్లు కోపముకొలఁది నేపాపపు వ్రాఁతలో వ్రాసిన ఖండించుటకు నేనును దండించుటకు ధరణీశులును సంసిద్ధముగ నున్నారని స్పష్టముగఁ దెలిసికొందురుగాక. ఇవ్వారి ప్రగల్భము లింతతో నిలిచినవా? తంగెడ నరసింహారావుగారివంటి తత్త్వవిదుల నభినవసరస్వతీ ప్రధానపోషకత కనభిముఖులఁ జేయుదురఁట. ఏమి వీరి యజ్ఞానము! కావలసినంత గ్రంథము కంఠస్థముఁజేసి కవియై ప్రస్తావోచితముగాఁ బలుకుపలుకునను బద్యవర్షము గురియు భాషావిదుఁడు, విద్వత్కవిబహూకరణ విపులీకృత యశస్కుఁడు, ఆదినుండియు నభినవసరస్వతి నాదరించుచుఁ బ్రకృతము ప్రధానపోషకుఁడేయై యది సం॥ ల నుండి పంచవింశతిరౌప్యములు పనుపుచుఁ బరమమిత్రుఁడై యున్న భాషాభిమాని కర్మానభిజ్ఞులగు తమ సలహాలతోనే మదీయపత్రికాప్రధానపోషకత మానుకొనునని మదిని బొంగుట యజ్ఞానము గాక మఱేమగును ? వాలసహాయముతో విశ్వనాథ మింకను విఱ్ఱవీఁగుచున్నాఁడు. ప్రాకుపట్టిన కాగితంబులు బయటికిఁ దీయుచున్నాఁడు. నావశమందున్న పొలమును దేవుని యినాముగా మార్చుటకుఁ దీవరపడుచున్నాఁడు. వెనుకఁగూడఁ గొన్నాళ్ళు వీఁడీవిరోధోక్తులు పలికిపలికి విరమించుకొనియెను. తగినసాహాయ్య మపుడు తటస్థింపక విరమించుకొనెఁగాని వాలా లిపుడు కేలూఁతయొసఁగుటం గాఁబోలుఁ బ్రాతరికార్డు మరల బైటఁబెట్టెను. శ్లో. ఉత్పద్యంతే విలీయంతే దరిద్రాణాం మనోరథా యన్నట్లు విశ్వనాథము వృథాప్రగల్భము లిట్లు వెడలుచుండును; సడలుచుండును.

మ. తెగితే లింగఁడు రాయియంచను జనోక్తిన్ నమ్మియో యేమొ యీ
అగుణుం డిట్టిప్రసంగముల్ సలుపుచున్ హా! ఏమొ నన్ దల్లకిం
దుగఁ జేయంగనె చూచుఁగాని వెనుకం జూడండు. నాతో డిదా
పగనుం జంపుకొనండు. పెట్టఁడు సదధ్వంబందుఁ గా. లేమనన్ ?

చం. తినియెను జెప్పుదెబ్బలను దేహము వాచె. ఇఁకేరిబోలికిఁ గా
చనని యొట్టుఁబెట్టుకొనె. శత్రుల కాళులువట్టె. ఎట్టులో
మనియెను. ఐననేమి? ఋజుమార్గము పట్టఁడు నేఁటికేని. ఏ
మనవలె వీని? వేని మృదులానుపదీన కుదుర్పఁగావలెఁగా ?

ఆ. వె. ఎగిరి వెక్కిరించి యుగిలించుకొన్నట్లు
కాదు కపులతోడి కతలు. చెతలు.
వారిఁ జెనకఁబోవ నూరకేపో. దది
కుమ్మరపుసు గాదు. కమ్మరపుసు.

ఆ. వె. తప్పుపనికి ఫలము తత్క్షణమే కల్గ.
దగ్గి యనుభవమున గవల నచ్చు
కుడుము తిన్ననాఁడె గుద్దిల్ల వెళ్ళపురోరి
విశ్వనాథ! ఏల వెంతు గాధ?

చం. కడచినదానికై వగవఁగం బనియేటికి? నేఁటికేని నీ
దుడుకుతనంబు మానుకొని తొంబిపగల్ దిగఁద్రావి బుద్ధిమం
తుఁడవయి పెద్దమానుసులతో వినయమ్మున నుండ నేర్చికో.
మ్మెడలఁగఁజి మ్మఘుచుమ్మ నిలసుమ్మ కులమ్ము యశమ్మున మ్మహిఁగ

పెద్దపిన్నతారతమ్యము ప్రిదుల్చుకొని యవ్వను బట్టుకొని వసంతములాడినట్లాచరించు నస్మద్విషయికాపరాధములు వెల్లడించుటతోనే విశ్వనాథము చరిత మంతయు విశదమైనది. వీని గణనీయతగూడ వేఱుగా విలిఖించితిని. భాగ్యభోగ్యములతో నిఁకఁ బరిసమాప్తి. ఇంతల నంతలఁజేసి యిట్లు వీఁడేమేమియో వ్యవహరించుచున్నను దంప్రడియార్జించిన ధనద్రవ్యముల కన్న ఘనమైనది య... ..ఁ గనఁబడదు. ఇంకను వాఁడు ఋణప్రదాతయు వీడు ఋణప్రతిగ్రహీతయు. పిత్రార్జితమైన 50 ఎకరముల మెట్టభూమిలో 25 ఎకరములు సుమారితని భాగమున వచ్చెను. చవిటిమాగాణి యొకటిమాత్ర మవతలఁ గొంత యార్జించెను. రాజపౌరోహిత్యము రాశిగా నుంచి జానపాటి గ్రామపౌరోహిత్యము స్వాయముగాఁ జేసికొనుచున్నాఁడు.

ఏనిట్టివిషయములు విచారించువాఁడను గాకునికిని నంత వివరముగా నంతయు నవగతము కాదుకాని విశ్వనాథము చర్యలవల్ల సంపన్నుఁడుగనే సర్వులకుం గనఁబడియెడిని. ఇంత సంపన్నుఁడయియు నింత పైవేటు చేయుచును నక్కడికిఁ దప్పిన నిక్కడికి నిక్కడికిఁ దప్పిన నక్కడికి నిరంతరముఁ బరులయిండ్లకుఁ బరుగులెత్తును గాని పనిగలవాఁగలఁ దనయింటికే గప్పించుకొనుచు ఘనతమై వర్తించుటకుఁ గాంక్షింపఁడు. అట్టి కచ్చేరి యమర్చుకొనకున్నను గుర్చీలుమాత్రము రెండు కొనివేసెను. ఇనుపపెట్టె దెచ్చెను. జూలకంటికోడ్డుపక్క సున్నపుబట్టి పెట్టెను. దానిమీఁది రాబడి తగ్గినదని సత్రముగా మార్చుటకు సంకల్పించెను. సంకల్పించి చతుస్సంవత్సరము లైనది; కాని యదియు నుత్పద్యంతే ప్రలీయంతే లీప్తునకే యొరగినటులున్నది. పెదవిశ్వనాథము పిడుగురాళ్ళదగ్గఱ సున్నపుబట్టి పెట్టి తన సున్నపుబట్టికి వినాశ మొనఁగూర్చుటయు

నాయనకుఁ బోటిగా నీయనయు రోడ్డుపనికిఁ గంట్రాక్టు చేసెను. కాని పని బొత్తిగా నొనరింపఁ దెలియమిని పైవారు డిపాజిటుసొమ్ము నృపాలకోశమున జమకట్టి కంట్రాక్టు క్యాన్సిలు చేసిరి. ఇంకను నిచ్చినట్లు లేదు కాని తమ్ముఁడును దానును గలసి 116 లు గురుకులాశ్రమమునకుఁ జందావేసి కొండాడఁబడిరి. విశ్వనాథ మిట్టి పారమార్థిక కార్యములఁగూడఁ బాటుపడుచుండును. పండుగ పర్వములయందగు శివునియూరేగింపులోఁ జెంతఁ దిరుగుచుఁ బ్రతిమందిరము ముందఱను నందివాహను నిం చేయించుచు మంగళ హారతు లిప్పించును. కార్తికదీపములు పెట్టించును. అభిషేకములు చేయించును. అన్నదమ్ము లిరువురు నవిభక్తులుగానున్న పుడాత్మీయవ్యవహారములలో నపజయముఁ బొందకుంట కభిలషించి లలితానాథునకు లక్షపత్రిపూజగూడ రెండుమూడువత్సరములు జరిపించెను. కల్యాణోత్సవముగూడ నొకపరి కావించెను. పల్నాటి భక్తసమాజము నాహ్వానించి సమావేశము సలిపించెను. భక్తసమావేశమును భవుని కల్యాణమును దనుజా నుపనయనమునఁ దలపెట్టి పైవానికై ప్రత్యేకవ్యయ మంతగా లేకుండనే ప్రతిష్ఠ సంపాదించెను. కాననే దేనను వీనిది పరమార్గముకన్నను బ్రతారణమే బహుళమని సంధ్యావందనముగూడ సరిగాఁ జేయమిని జాలసారులు సమీక్షించిన పండితుల భావన. పరోక్ష సంభాషణ. ఎట్లైననేమి వీఁడును 37యేండ్లు ముగించెను. మొగమున ముసలికళ పడకున్నను దన్యుకృతమైన దంతములుమాత్రము కొంత వితెగినవి భాగములు పంచుకొనుటలో భ్రాత భావము పరివర్తనముఁ జెందినను దిరిగి యెట్లో తెన్నుకుఁ దీసికొనివచ్చి తనతోడి మైత్రితోనే యునుచుకొనుచుండెను. భగినియెడలఁ బరమప్రేమ చూపుచు బావమఱఁదికిఁ బక్షవాతమువచ్చినపుడు తదీయమైన యాస్తి యంతయు దానికే చెందునట్లు వుయిలు వ్రాయించి రిజిష్టరు చేయించెను. సతి కృష్ణవేణివలనఁ జతుస్సంతానమును గనియెను. ప్రథముఁ డందు రుధిరోద్గారి సం॥ శ్రావణమాసమున (1923 ఆగష్టు) కాఁబోలుఁ బ్రభవించెను. పితామహియగు సీతారామమ్మ వీఁడు పుట్టునాఁటికే పితృభ్రాతిక దేహయైనందునఁ బిత వీనికి మాతపేరే పెట్టుకొనియెను. తచ్ఛిశువును దలిదండ్రులును బినతండ్రియుఁ బ్రేమమైఁ బెంచుకొనిరి. అక్షరాభ్యాస మైనదాది కోటనెమలిపురిలో స్కూలుమేష్టరుగా నుండు పినతండ్రి తనదగ్గఱనే యుంచుకొని ప్రారంభవిద్య పఠింపించెను. అష్టమవర్షమునందే యవ్వాని యుపనయనము నొనరింపఁబడియెను. ఉపనయనము నాఁటి కొక్కింత పేరును బెరుగనయ్యెను. అదియు నొక జన్మమే కనుకఁ బ్రథమ జన్మమునఁ బెట్టిన పేరునకుఁ బిత శాస్త్రిపదమును జతఁజేసెను. శాస్త్రము చదువక పోయినను శాస్త్రిత్వము మాత్రము జనకానుగ్రహమునఁ దనుజున కొనఁగూడెను. 11 వ యేట బడిచదువు చాలించి పంచదశస్మార్తకర్మమంత్రములం బఠించుటకుఁ బ్రారబ్ధము. ఇది యెట సారబ్ధమో యేమో కాని గణపతిపూజా పుణ్యాహవాచనమంత్రములుగూడఁ గడవెళ్ళఁ జదువకమునుపే తండ్రి మేనమామయగు చేబియ్యము నరసింహము చాలినంత సంపాదించుకొని యీలప్రోలు హనుమదర్చకత్వమును దాడేపల్లి గ్రామపౌరోహిత్యమును ద్యజియించి స్వగ్రామమైన పిడుగురాళ్ళకుఁ జనుదెంచుటయు వానివద్దఁ జదువుటకు వచ్చి ప్రవేశించెను. వాని కప్పటి కిరువురు రాడపిల్లలే వర్తిలుచుండిరి కాని మగపిల్లఁ డగపడఁడు. తనకును మేనమామకును దత్పూర్వ మన్యోన్యసంభాషణమే యభావమైనను మగబిడ్డలులేనివాని యాడుబిడ్డ యాత్మజాన కర్థాంగియగుచో నవ్వాని యాస్తి యివ్వానికి సంక్రమించునని యింత విచారముచేసి విశ్వనాథము కొడుకు నక్కడఁ జదివించుట ప్రథమసాధనమని ప్రవేశపెట్టెను.